జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | ఆదివారం 26 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



అభివృద్ధి కావాలా?

## ఆటవిక పాలనా?

- ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తిస్తాం
- ఓటరు జాబితా నుంచి పేరును తొలగిస్తాం
- వారి స్వదేశానికి పంపిస్తాం"
- ఆర్జేడీ పాలనలో హత్యలు, దోపిడీలు తదితర అనేక నేరాలు యథేచ్ఛగా జరిగాయి

# తరుముకొస్తున్న 'మొంథా' తుఫాన్



- నాలుగు రోజుల పాటు వర్షాలు
- ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకూడదు
- కలెక్టర్లు, ఎస్పీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్‌తో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్

**అమరావతి**

రాష్ట్రానికి 'మొంథా' తుఫాను పొంచివున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'మొంథా' తుపాన్ రాష్ట్రంపై ఈనెల 26, 27, 28, 29 తేదీల్లో తీవ్ర ప్రభావం చూపించనుందని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేయడంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. ప్రధానంగా ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో 'మొంథా' తీవ్ర తుపానుగా మారి తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ దీని ప్రభావం ఉంటుందని... 80 నుంచి 100 మి.మీ. మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వరదల నుంచి ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం - మిగతా3లో




## 'మొంథా' తుపానును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలి

మొంథా తుపాను హెచ్చరికలు.. అధికారులతో పవన్ టెలీకాన్ఫరెన్స్

**విజయవాడ**

'మొంథా' తుపానును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని కాకినాడ జిల్లా కలెక్టర్, యంత్రాంగాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. కాకినాడ పరిసరాల్లో తీరం దాటబోయే అవకాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సముద్రతీరం ఉన్న తుని, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్ నియోజక వర్గాలతోపాటు తాళ్లరేవు మండలంపైనా తుపాను ప్రభావం ఉంటుందని వాతావరణశాఖ అంచనాల దృష్ట్యా.. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు. - మిగతా3లో



## 12,000 ప్రత్యేక రైళ్లు ఎక్కడ

- కిక్కిరిసిపోతున్న బిహార్ రైళ్లపై కేంద్రాన్ని నిలదీసిన రాహుల్
- కొన్ని రైళ్లు సామర్థ్యానికి మించి 200 శాతం కెపాసిటీతో నడుస్తున్నాయి
- కేంద్రంలోనూ, బిహార్‌లోనూ అధికారంలో ఉన్న 'డబుల్ ఇంజన్' ప్రభుత్వం పనితీరు ఇదేనా
- ప్రయాణం అత్యంత అమానవీయంగా మారింది.

## బీఎంసీ ఎన్నికలపై బీజేపీ కసరత్తు

- 150 సీట్లలో పోటీ యోచన
- బీఎంసీ ఎన్నికల్లో ఠాక్రే సోదరులు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే పొత్తు పెట్టుకుంటారనే బలమైన అంచనాలు
- మహాయుతి కూటమిలో భాగంగా 140 నుంచి 150 సీట్లలో పోటీ చేయాలని కమలనాథుల ఆలోచన
- బీజేపీ భాగస్వామ్య పార్టీ అయిన ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 70 నుంచి 80 సీట్లలో పోటీ చేసే అవకాశాలు



## స్మార్ట్ ఫోన్లు వాడకంతో పిల్లల్లో దృష్టి లోపాలు

- లోపాలను చిన్నతనంలోనే గుర్తిస్తే నివారించొచ్చు
- నేటి బాలలే రేపటి పౌరులు.. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉంది
- సానా సతీష్ బాబు ఫౌండేషన్ - ఏలూరు టీమ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు
- సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం: సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి



## ఆ పదం పాక్‌కు ఎప్పటికీ వింతే

- ఐరాసలో దుయ్యబట్టిన భారత్
- జమ్మూకశ్మీర్ భారత్‌లో విడదీయరాని భాగంగా ఉందని, ఎప్పటికీ ఉంటుంది
- ఆ ప్రాంత ప్రజలు భారత ప్రజాస్వామ్యానికి అనుగుణంగా వారి ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటున్నారు
- ఇది పాక్‌కు ఎప్పటికీ మింగుడుపడని విషయం



**అమరావతి**

సానా సతీష్ బాబు ఫౌండేషన్ %-% ఏలూరు టీమ్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువు కుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత కంటివైద్య పరీక్షలు, కళ్ళజోళ్లు పంపిణీలో కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఏలూరు ఆర్ఆర్ పేట ఈదర సుబ్బమ్మాదేవి నగర పాలక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం సానా సతీష్ బాబు ఫౌండేషన్ - ఏలూరు టీమ్ ఆధ్వర్యంలో 'చిన్నారి నేత్రాలు %-% సంరక్షణ' సేవాకార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి రాధాకష్ణయ్య (చంటి) ముఖ్యఅతిథులుగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించి, విద్యార్థిని, విద్యార్థులకు కంటి పరీక్షలను స్వయంగా - మిగతా3లో

# ప్రవాసాంధ్రుల సంక్షేమం కోసం బీమా

ప్రమాదంలో మృతి చెందితే రూ. 10 లక్షలు ఆర్థిక సహాయం

దుబాయ్‌లో ప్రారంభించిన సీఎం చంద్రబాబు




**దుబాయ్**

ప్రవాసాంధ్రుల సంక్షేమం అభివద్ధి, భద్రతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఎన్ఆర్టి సొసైటీ ద్వారా ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకాన్ని అందిస్తోంది. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుబాయ్ లో ప్రారంభించారు. ఈ పథకం ద్వారా విదేశాల్లో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఉద్యోగులు, విద్యార్థులు లబ్ధి పొందవచ్చు. ఉద్యోగులు, వలస కార్మికులు, విద్యార్థుల కొరకు ఈ పథకం ప్రవేశపెట్టబడింది. బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వల్ల మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు వెళ్లిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి కోరారు.



## అవినీతిలో మహారాష్ట్ర టాప్

- నేషనల్ క్రైం రికార్డు బ్యూరో వెల్లడి
- 28 శాతం అవినీతితో అగ్రస్థానం
- గతేడాది దేశవ్యాప్తంగా 2,875 అవినీతి కేసులు
- మహారాష్ట్రలో అత్యధికంగా 795 కేసులు

## ఎంట్రీ, ఎగ్జిట్‌లో ఫొటోలు.. అమెరికా మరో కొత్త రూల్

గ్రీన్‌కార్డుదారులతో పాటు వలసదారులందరికీ ఈ కొత్త నిబంధన ఏ మార్గంలో అయినా దేశాన్ని వీడే, దేశంలోకి అడుగుపెట్టే వారి ఫొటోలు, డేటా సేకరణను యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్

# బాలయ్య ఒంటరి



**అనంతపురం :** నందమూరి బాలకృష్ణ కేవలం సినీ హీరో మాత్రమే కాదు. సాక్షాత్తూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ తనయుడు. హిందూపురం శాసనసభ్యుడు. మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణకు టీడీపీ నేతలు అండగా నిలవడం లేదా? అంటే లేదనే అంటున్నారు. అందులోనూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు నందమూరి బాలకృష్ణ వియ్యంకుడు. అలాగే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కు పిల్లనిచ్చిన మామ. ఇన్ని ట్యాగులున్న బాలయ్యకు అండగా నిలబడేందుకు టీడీపీలో ఏ ఒక్కరూ ముందుకు రాకపోవడంపై నందమూరి బాలకృష్ణ అభిమానుల్లో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. టీడీపీలోనూ అదే చర్చ నడుస్తుంది. కారణమయ్యాయటఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో... ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో నందమూరి బాలకృష్ణ అప్పట్లో రాజకీయాల్లో కలకలం రేపాయి. జగన్ ను సైకోగాడంటూ.. చిరంజీవిపైన వ్యాఖ్యానించడంతో కూటమి పార్టీల్లోనే ఇబ్బందులు వచ్చే అవకాశముందని భావించి చంద్రబాబు అలెర్ట్ అయ్యారు. హైదరాబాద్ లో ఆరోగ్యం బాగాలేక నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్ వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చేత అసెంబ్లీలో తాను చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించి కొంత నష్ట నివారణ చర్యలు చేపట్టారు. అప్పుడు కూడా నందమూరి బాలకృష్ణకు అండగా నిలుస్తూ ఎవరూ మాట్లాడలేదు. ఒక్క సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాత్రమే బాలకృష్ణకు అండగా నిలిచారు... తాజాగా నందమూరి బాలకృష్ణపై వైసీపీ అధినేత జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి బాలకృష్ణ తాగి వచ్చాడంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు బాలయ్య ఫ్యాన్స్ ను ఆగ్రహానికి గురి చేశాయి. కల్తీ మద్యం పైన, ఇతర విషయాలపై జగన్ మాట్లాడిన వాటికి మాత్రం మంత్రులు, టీడీపీ నేతలు రియాక్ట్ అయ్యారు కానీ, బాలకృష్ణ వ్యవహారంలో మాత్రం ఎవరూ వేలు పెట్టే సాహసం చేయలేదు. నందమూరి బాలకృష్ణపై అంతటి తీవ్రస్థాయిలో కామెంట్స్ చేస్తే ఎందుకు టీడీపీ నేతలు అండగా నిలబడలేదన్నది బాలకృష్ణ ఫ్యాన్స్ మాత్రం వర్రీ అవుతున్నారు. నందమూరి బాలకృష్ణ పార్టీ కోసం ఇంత కష్టపడుతున్నప్పటికీ ఆయనను విమర్శించినా ఏ ఒక్కరూ రియాక్ట్ కాకపోవడం వెనక బలమైన కారణం ఉండి ఉంటుందంటున్నారు. చంద్రబాబు, లోకేశ్ విదేశీ పర్యటన నుంచి వచ్చిన తర్వాత మాత్రమే దీనిపై క్లారిటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మద్యం తాగొచ్చారా...

బాలకృష్ణ గురించి చెప్పనవసరం లేదు. ఆయన తన మనసులో ఉన్న మాటనే చెబుతారు. ఏది ఉంచుకోరు కూడా. మొన్నటికి మొన్న జగన్మోహన్ రెడ్డిని అసెంబ్లీలోనే ఉతికి ఆరేశారు. వాడు సైకో గాడు అంటూ చాలా తేలిగ్గా తీసుకొని మాట్లాడారు. సినీ పరిశ్రమను అగౌరవపరిచారు అంటూ చెప్పే క్రమంలో చిరంజీవి ప్రస్తావన తీసుకురావడంతో.. జగన్మోహన్ రెడ్డి పై బాలకృష్ణ కామెంట్స్ పక్కకు వెళ్లిపోయాయి. అయితే బాలకృష్ణను మాత్రం జగన్మోహన్ రెడ్డి మరిచిపోలేకపోతున్నారు. తనను సైకో గాడు అంటూ చాలా తేలిగ్గా తీసుకోవడాన్ని తట్టుకోలేకపోతున్నారు. జగన్ ఇటీవల ప్రెస్ మీట్ లో అది స్పష్టంగా తెలుస్తోంది. బాలకృష్ణ అసెంబ్లీకి తాగి వచ్చాడు అంటూ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా బాలకృష్ణపై ఏ రేంజ్ లో ఆయనకు కోపం ఉందో అర్థం అవుతుంది.జగన్మోహన్ రెడ్డి నందమూరి బాలకృష్ణకు పెద్ద అభిమాని అని అంతా చెబుతారు. రాజకీయాల్లోకి రాక మునుపు బాలకృష్ణ అభిమాన సంఘం ప్రతినిధిగా ఉండేవారని ఒక ప్రచారం ఉంది. పైగా బాలకృష్ణ విషయంలో రాజశేఖర్ రెడ్డి సాయం చేశారని.. జగన్మోహన్ రెడ్డికి సాఫ్ట్ కార్నర్ ఉందని వైసీపీ నేతలు తరచూ చెబుతుంటారు. కానీ మొన్నటి అసెంబ్లీ ఎపిసోడ్లో బాలకృష్ణ సినిమాల్లో విలన్లపై డైలాగ్ కొట్టినట్టే.. జగన్మోహన్ రెడ్డిని ఇచ్చి పడేశారు. ఎవడు ఆ సైకో గాడా అంటూ తేలిగ్గా మాట్లాడారు. సినీ పరిశ్రమ పెద్దలు నాటి సీఎం జగన్ ను తనను రమ్మన్నారని.. కానీ తాను వెళ్లలేదని.. ఆ సైకో గాడిని కలిసేందుకు తనకు ఇష్టం లేదని తేల్చి చెప్పినట్లు చెప్పారు బాలకృష్ణ. ఎవరో వెళితే జగన్ తగ్గారన్నది తప్పు అని.. అందులో ఎంత మాత్రం నిజం లేదని తేల్చి చెప్పారు. దీంతో మెగాస్టార్ చిరంజీవి పై బాలకృష్ణ ఏదేదో అన్నారని సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. చిరంజీవి స్పందించడంతో అదే హైలెట్ అయింది.అయితే అదే రోజు శాసనసభకు బాలకృష్ణ మందు తాగి వచ్చారని తాజాగా ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి. మద్యం తాగి వచ్చిన వ్యక్తికి శాసనసభలో అనుమతిస్తారా? అంటూ విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. దీంతో బాలకృష్ణ వ్యాఖ్యలతో జగన్మోహన్ రెడ్డి హర్ట్ అయినట్లు తెలుస్తోంది. వాస్తవానికి బాలకృష్ణ ఎపిసోడ్ లో చిరంజీవి ద్వారా పొలిటికల్ మైలేజీ పొందాలని వైసీపీ భావించింది. కానీ ఆ ప్రయత్నాలు పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇటీవల కందుకూరు నియోజకవర్గంలో జరిగిన హత్యను సైతం అలానే వినియోగించుకోవాలని చూశారు. కమ్మ, కాపు కులాల మధ్య.. నేతల మధ్య.. వ్యక్తుల మధ్య ఏ చిన్నపాటి పరిణామాలు జరిగిన తమకు అనుకూలంగా మలుచుకోవాలని చూస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అది జగన్ మాటల్లో సైతం అర్థమవుతోంది. కమ్మ సామాజిక వర్గం పై ఆశలు వదులుకున్న జగన్ ఇప్పుడు కాపుల విషయంలో మాత్రం జాగ్రత్త పడుతున్నారు. అందుకే మరోసారి బాలకృష్ణ ఎపిసోడ్ను గుర్తుచేసి చిరంజీవి అభిమానులను, కాపు సామాజిక వర్గం అభిమానాన్ని పొందాలని ప్రయత్నిస్తున్నారు. అయితే జగన్ చేసిన వ్యాఖ్యలపై బాలకృష్ణ ఎలా స్పందిస్తారో చూడాలి.

# ఈశాన్య రాష్ట్రాల్లోని బస్సులతో ప్రైవేట్ వ్యాపారం







**కర్నూలు :** తెలుగు రాష్ట్రాల్లో అనేక ట్రావెల్స్ బస్సులు ఎన్ఎల్, డిడి, పివై, ఏఆర్ నంబర్ ప్లేట్లతో తిరుగుతుండటం చాలా మంది చూసే ఉంటారు. ఆ రాష్ట్రాల బస్సులు ఇక్కడెందుకు ఉన్నాయనే డౌట్ వస్తుంది. పన్నులు ఎగ్గొట్టడానికి, కఠిన నిబంధనల నుంచి తప్పించుకోవడానికి చాలా ట్రావెల్స్ కంపెనీలు.. బస్సులను ఆయా రాష్ట్రాల్లో రిజిస్టర్ చేయిస్తున్నాయి. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో తక్కువ పన్నులు, రాయితీలు ఉండటంతో అక్కడే రిజిస్ట్రేషన్ చేయించి.. మన దగ్గర తిప్పుతున్నారు. దీనివల్ల రాష్ట్రాల పన్ను ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా, ఫిట్‌నెస్ లేని బస్సులతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి.తెలుగు రాష్ట్రాల్లోని ట్రావెల్స్ బస్సులకు ఎక్కువగా ఇతర రాష్ట్రాల నంబర్ ప్లేట్లు ఉండటం ఎప్పుడైనా గమనించారా? ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కి వెళ్లే ప్రైవేటు ట్రావెల్స్.. ఇలాంటి బస్సులు ఎక్కువగా ఉపయోగిస్తాయి. అంతేకాకుండా పాత బస్సులను ఇలాంటి రాష్ట్రాల్లో టూరిస్ట్ బస్సుల్లా రిజిస్టర్ చేయించి.. తెలుగు రాష్ట్రాల్లో తిప్పుతున్నారు. తాజాగా కర్నూలులో ప్రమాదానికి గురైన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును కూడా డామన్ డయ్యూలో రిజిస్టర్ అయింది. సీటింగ్ పర్మిషన్ తీసుకుని స్లీపర్‌గా మార్చారు. రవాణా పన్నులు తప్పించుకోవడంతో పాటు పలు కారణాల వల్ల ట్రావెల్స్ కంపెనీలు ఇలా చేస్తున్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో రవాణా పన్ను మినహాయింపు ఉంటుంది. అందుకే తక్కువ పన్నులు ఉంటాయి. కేంద్రపాలిత ప్రాంతాలు, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల్లో పన్నుల్లో ఇలా రాయితీలు ఇస్తారు. పర్మిట్ ఛార్జీలు కూడా తక్కువగా ఉంటాయి. ఆర్థిక కార్యకలాపాలు, వాణిజ్యం, పెట్టుబడులను ప్రోత్సహించడానికి రాయితీలను ప్రభుత్వం ఒక సాధనంగా ఉపయోగించుకుంటోంది. దాన్ని ప్రైవేటు ట్రావెల్స్ కంపెనీలు సొమ్ము చేసుకుంటాయి. అందుకే ఇలాంటి రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేయిస్తాయి. తాజాగా ప్రమాదానికి గురైన బస్సును డామన్ డయ్యూలో రిజిస్టర్ చేశారు. అక్కడ ఒక్కసీటుకు కేవలం రూ.450 పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అదే తెలుగు రాష్ట్రాల్లో రూ. 4500 చెల్లించాలి. అదే స్లీపర్ బస్సు అయితే రూ.12000 పన్ను కట్టాల్సి ఉంటుంది. అలా మొత్తంగా రిజిస్ట్రేషన్‌కు రూ. లక్షలు కట్టాల్సివస్తుంది.

ట్రక్కులకు ఆల్ ఇండియా పర్మిట్ ఉన్నట్లే.. భారత్ ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ అనేది కూడా ఉంటుంది. ఆ పర్మిట్ ఉన్న వాహనాలు దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా తిరగొచ్చు. అందుకే ట్రావెల్స్ కంపెనీలు అయా రాష్ట్రాల్లో రిజిస్టర్ చేసిన బస్సులను.. ఏపీ-తెలంగాణ, తెలంగాణ-కర్ణాటక వంటి అంతరాష్ట్ర రూట్లలో తిప్పుతాయి. నాగాలాండ్, సిక్కింలో రిజిస్టర్ అయిన కారణంగా.. తమ బస్సుకు ఆల్ ఇండియా పర్మిట్ ఉందని చూపిస్తారు.కొన్ని ట్రావెల్స్ కంపెనీలు తప్పుడు పత్రాలు సమర్పించి.. నాగాలాండ్ లేదా పుదుచ్చేరి వంటి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో బస్సులను రిజిస్టర్ చేయిస్తాయి. అలాంటి ప్రాంతాల్లో ఆర్టీఓ అధికారులు కూడా కొన్ని సందర్భాల్లో కమిషన్ తీసుకుని ఇలాంటి వాటికి అనుమతిస్తారని ఆరోపణలు వస్తున్నాయి.భారత్‌లో ఆర్టీఏ నిబంధనలు వివిధ రాష్ట్రాల్లో వేరుగా ఉంటాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో వాహన నియంత్రణ, ఫిట్‌నెస్ చెక్, లైసెన్స్ రెన్యువల్ కఠినంగా ఉంటాయి. అందుకే ఈ రాష్ట్రాల ఆర్టీఏ నియంత్రణను తప్పించుకోవడానికి.. ఇతర రాష్ట్రాల నంబర్ ప్లేట్లు ఉన్న బస్సులు నడుపుతారు.ఇంతకుముందు ఇలాంటి కేసుల్లో జరిగిన దర్యాప్తుల్లో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నాగాలాండ్ లేదా పుదుచ్చేరి వంటి రాష్ట్రాల నంబర్ ప్లేట్లతో ఉన్న బస్సులు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారిపై రిజిస్టర్ అయి ఉంటాయి. కానీ వాటి నిజమైన ఓనర్లు మాత్రం ఏపీ, తెలంగాణలో ఉండే కంపెనీలే. లీజు పేరుతో బస్సులను తిప్పుతాయి. ఇలా జరగడం వల్ల చాలా రాష్ట్రాలు పన్ను ఆదాయాన్ని కోల్పోతున్నాయి. అంతకుమించి ఫిట్‌నెస్ లేని బస్సులను నిబంధనలు పాటించకుండా నడపడం వల్ల.. అనేక మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. కొన్ని రోడ్డు ప్రమాదాల్లో బస్సు ఏ రాష్ట్రానికి చెందిందో గుర్తించడమే కష్టం అవుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

# ఏపీలో హైడ్రా తరహా సంస్థ

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళగిరిలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సుమారు రెండు గంటలపాటు జరిగిన ఈ చర్చల్లో.. ప్రధానంగా అనధికార నిర్మాణాల కూల్చివేతలు, జలవనరుల పరిరక్షణ లక్ష్యంగా పనిచేసే 'హైడ్రా'( కార్యాచరణ, దాని విజయావకాశాలపై దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్ నగర అభివృద్ధిలో హైడ్రా తీసుకున్న నిర్ణయాత్మక చర్యలు ఒకప్పుడు పెద్ద చర్చకు దారితీశాయి. హైడ్రా ఏర్పాటు అయిన తొలినాళ్లలో.. ఐపీఎస్ రంగనాథ్ నేతృత్వంలో బడాబాబుల ఫామ్‌హౌస్‌లను కూలగొట్టి, చెరువులను, కుంటలను కాపాడిన విధానానికి మంచి ప్రజాదరణ లభించింది. ఆ సమయంలోనే పవన్ కల్యాణ్ కూడా ఏపీలోనూ హైడ్రా తరహా కఠిన వ్యవస్థ ఉండాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారుఅయితే.. ఆ తర్వాత అమీన్‌పూర్‌లో జరిగిన కూల్చివేతల సందర్భంగా.. పేదల ఇళ్లపైకి వెళ్తున్నారనే ప్రచారం జరగడంతో.. హైడ్రాకు వచ్చిన సానుకూల ఇమేజ్ కాస్త ప్రతికూలమైంది. ఈ విమర్శలతో హైడ్రా తన దూకుడును తగ్గించుకుంది. ఇటీవలి కాలంలో ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి కాపాడి.. ఫెన్సింగ్ వేయడం, బతుకమ్మ కుంటకు పూర్వస్థితి తీసుకురావడం వంటి పనులు తిరిగి మంచి పేరు తెచ్చిపెట్టాయి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా రంగనాథ్‌ను ఆహ్వానించి మరీ ఈ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఇది ఆంధ్రప్రదేశ్ నగర పాలనలో సరికొత్త సంస్కరణల ఆవశ్యకతను చెబుతోందిహైడ్రా సాధించిన లక్ష్యాలు, కార్యవిధానాలు, ఏపీలో నగర, పట్టణ ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి హైడ్రా పద్ధతులను ఎలా ఉపయోగించుకోవచ్చనే అంశాలపై వారిద్దరూ సమగ్రంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో అనధికార నిర్మాణాలు, ప్రభుత్వ భూముల కబ్జా, ముఖ్యంగా తీర ప్రాంతాల్లోని జల వనరుల ఆక్రమణ వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. ఈ సమస్యలను నిష్పక్షపాతంగా పరిష్కరించడానికి తెలంగాణ అనుభవం ఏపీకి ఉపయోగపడుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు జనసేన వర్గాలు తెలిపాయి.హైడ్రా కేవలం కూల్చివేతలకు మాత్రమే కాకుండా.. పట్టణ మౌలిక సదుపాయాల ప్రణాళిక, మెరుగైన పర్యవేక్షణ కోసం ఏర్పడిన వ్యవస్థ కావడంతో.. విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాల భవిష్యత్తు అభివృద్ధికి ఈ అనుభవాన్ని ఉపయోగించుకోవాలని పవన్ కల్యాణ్ ఆసక్తి చూపించినట్లు తెలుస్తోంది. ఏదేమైనా హైడ్రా లాంటి వ్యవస్థ ప్రతీ రాష్ట్రంలో ఉండాలని సగటు మానవుడు కోరుకుంటారు. ఏపీలో ఇలాంటి వ్యవస్థ ఏర్పాటైతే కబ్జాలు

## తరుముకొస్తున్న 'మొంథా' తుఫాన్

-మొదటిపేజీ తరువాయి

వాటిల్లకుండా ఇప్పటి నుంచే సన్నాహక చర్యలు సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ తుఫాన్ రక్షణ చర్యలకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని... తగిన వనరులతో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. తీరప్రాంత ప్రజలకు తుఫానుపై అవగాహన కల్పించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అవసరమైతే విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని చెప్పారు. అన్ని ప్రధాన, మధ్య తరహా రిజర్వాయర్లలో నీటిమట్టాలను పర్యవేక్షించి నీటి విడుదల శాస్త్రీయంగా జరపాలన్నారు. రియల్ టైమ్‌లో వచ్చే సమాచారాన్ని తక్షణం ప్రభుత్వ యంత్రాంగంలోని కింది స్థాయి వరకు తీసుకువెళ్లాలని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బందాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. కాకినాడలో హాస్పిటల్ ఆన్ వీల్స్ సేవలను ప్రారంభించాలని సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు అన్నీ అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, సివిల్ సప్లైస్ వంటి అత్యవసర సేవలు నిరంతరం కొనసాగేలా చూడాలని నిర్దేశించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, తుఫాను నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

## 'మొంథా' తుపానును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని

-మొదటిపేజీ తరువాయి

తుపానుపై ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు.. తీర గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తుపాను సహాయ కేంద్రాల్లో ఆహారం, ఔషధాలు, పాలు సమకూర్చుకోవాలని, రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల, పోలీస్, అగ్నిమాపక శాఖలతోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఉప్పాడ సమీపంలో తీరం కోతకు గురయ్యే ప్రాంతంలో మత్స్యకారులను అప్రమత్తం చేయాలన్నారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి చేరువగా నీటి నిల్వలు పెరుగుతున్నాయని, నీటిని వదిలేటప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు. ముంపు పరిస్థితి వస్తే నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, రైతులు, ప్రజలకి ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## స్మార్ట్ ఫోన్లు వాడకంతో పిల్లల్లో దృష్టి లోపాలు

-మొదటిపేజీ తరువాయి

పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పిల్లల్లో దష్టి దోషాలను చిన్నతనంలోనే గుర్తిస్తే వెంటనే నివారించవచ్చని అన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రతీ ఇంటిలోనూ స్మార్ట్ ఫోన్లు వాడకం ఎక్కువైందని, ఇంట్లో చిన్నపిల్లలకు వారి తల్లితండ్రులు స్మార్ట్ ఫోన్లు అందుబాటులో ఉంచడంతో వాటితో పిల్లలు ఎక్కువసేపు గడుపుతున్నారని, దీనివల్ల వారిలో దష్టి దోషాలు వచ్చే అవకాశం ఉందన్నారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, వారి ఆరోగ్య పరిరక్షణ తల్లితండ్రులు బాధ్యతన్నారు. తల్లితండ్రులు తమ పిల్లల్లోని అనారోగ్య లక్షణాలను చిన్నతనంలోనే గుర్తించి, చికిత్స అందిస్తే వాటిని నివారించి వారికి ఉజ్వల భవిష్యత్తు కల్పించిన వారవుతారన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యకు అత్యంత ప్రాధాన్యనతను ఇస్తున్నదని , ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా ఇటీవల మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 మందికి పైగా ఉపాధ్యాయులను నియమించిందన్నారు. విద్యార్థులు విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించి, విద్యార్థులు ఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని ఆయా సబ్జెక్టులపై అవగాహన పెంచుతున్నామన్నారు. వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్యపరిస్థితి, వారి అవసరాలు, తదితరాలను తెలుసుకుని వాటిని కల్పించడం జరిగిందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, గార్డెనింగు, పరిసరాలు పరిశుభ్రత, వంటి పాఠ్యేతర కార్యకలాపాలు పట్ల ఆసక్తి కలిగించాలన్నారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో జాతిపిత గాంధీజీ, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్, పొట్టి శ్రీరాములు, ఈదర సుబ్బమ్మ దేవి విగ్రహాలకు పూలమాలలు వేసి, మంత్రి కొలుసు పార్థసారథి, పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి రాధాకష్ణయ్య (చంటి) జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. వెంకటలక్ష్మమ్మ, నగరపాలక కో%-% ఆప్షన్ సభ్యులు యస్.యం.ఆర్. పెదబాబు, ఏలూరు ఉడా ఛైర్మన్ పెద్దిబోయిన వాణి శివ ప్రసాదు, ఏపి యాదవ కార్పొరేషన్ డైరెక్టరు పెనుబోయిన మహేష్ కుమార్, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా.ఏ.యస్.రామ్, సానా సతీష్ బాబు ఫౌండేషన్ %-% ఏలూరు టీమ్ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


## ఆస్ట్రేలియాలో లోకేష్ బిజీబిజీ



**విజయవాడ :** ఏపీకిపెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఆరు రోజుల కిందట ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు లోకేష్. వచ్చే నెలలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా ఆస్ట్రేలియా వెళ్లారు. గత ఆరు రోజులుగా దిగ్గజ సంస్థల ప్రతినిధులను కలిశారు. ఆపై ఆస్ట్రేలియాలో స్థిరపడ్డ ఆంధ్రుల సహకారంతో పెట్టుబడులపై గురి పెట్టారు. ఆస్ట్రేలియాలో ల్యాండ్ అయిన మరుక్షణం అదే పనిలో పడ్డారు లోకేష్. ఆరు రోజుల పర్యటన ముగించుకొని ఈ రాత్రికి ఏపీకి బయలుదేరనున్నారు. చివరి రోజు కావడంతో లోకేష్ బిజీ బిజీగా ఉన్నారు. బ్రిటీష్ మల్టీ నేషనల్ హెల్త్ కేర్, ఇన్సూరెన్స్ సంస్థ భూపా ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బీజల్ సెజ్ పాల్, దినేష్ కంతేటి తదితరులతో మెల్ బోర్న్ లో సమావేశం అయ్యారు. విశాఖలో ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతోపాటు దిగ్గజ ఐటీ సంస్థల పెట్టుబడుల గురించి ప్రస్తావించారు. అందుకే గ్రామీణ డిజిటల్ ఆరోగ్య సేవలో కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కోరారు. దీనిపై బూపా సీఈవో బీజల్ సజ్ పాల్ సానుకూలంగా స్పందించారు. తమ సంస్థకు 190 దేశాల్లో 38 మిలియన్ల కస్టమర్లు ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఆరోగ్య బీమా డిజిటల్ ఆరోగ్య సేవలతో పాటు యూకే, ఆస్ట్రేలియా, స్పెయిన్ లలో వృద్ధుల సంరక్షణ కోసం కేర్ హోం లు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఏపీ ప్రతిపాదనలపై ఉన్నత స్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తప్పకుండా విశాఖ పెట్టుబడుల సదస్సుకు హాజరవుతామని తెలిపారు మంత్రి నారా లోకేష్ ఆరు రోజులపాటు ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం అయింది. ఈనెల 19న మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు. గత ఐదు రోజులుగా తన పర్యటనలో దేశంలోని పారిశ్రామికవేత్తలను కలుసుకున్నారు. భారీగా పెట్టుబడులు పెట్టాలని కోరారు. అక్కడ దిగ్గజ ఉన్నత విద్యాసంస్థలను సందర్శించారు. విద్యా బోధనతోపాటు మౌలిక వసతుల గురించి అధ్యయనం చేశారు. ఈరోజు సాయంత్రం ఆస్ట్రేలియాలో బయలుదేరి ఏపీ చేరుకోనున్నారు. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు గల్ఫ్ దేశాల్లో మూడు రోజులపాటు పర్యటించారు. ఆయన పర్యటన సైతం విజయవంతం అయింది.

# కూటమి ప్రభుత్వ కుట్రలను బహిర్గతం చేద్దాం





**సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందాం**

**గాలివీడు మండలం గుండ్ల చెరువు, గరుగు పల్లె గ్రామాల ప్రజలు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, నాయకుల తో జరిగిన రచ్చబండ- కోటి సంతకాల సేకరణ లో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**

**గాలివీడు అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ వైద్యశాలలను ప్రయివేటీకరించేందుకు కూటమి ప్రభుత్వం పన్నిన కుట్రలకు చెక్ పెట్టేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపడుతోందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం గాలివీడు మండలంలోని గుండ్లచెరువు, గరుగుపల్లె గ్రామాల ప్రజలు,వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయంగా మమేకమమై, పేరుపేరునా పలకరించారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ కుట్రలను బహిర్గతం చేద్దామన్నారు .పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని భరోసా నిచ్చారు.సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని ఆయన కోరారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు పార్టీ కమిటీలన్నింటినీ పూర్తి చేసుకోవాలన్నారు. జగన్ ప్రభుత్వంలో నియోజక వర్గ పరిధిలో 6500 వ్యవసాయ విద్యుత్ సర్వీసులను అందించాం నియోజక వర్గంలో విద్యుత్ లోఓల్టేజీ సమస్యలు లేకుండా చేశామన్నారు. నియోజక వర్గంలో 6500 వ్యవసాయ విద్యుత్ సర్వీసులను (ట్రాన్స్ ఫార్మర్లు)ను అందించామన్నారు. పలు విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల హామీలను నెరవేర్చని చంద్రబాబు చంద్రబాబు పాలన అంతా ప్రచార ఆర్భాటంగా సాగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను మోసగిస్తున్నారని శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ లీగల్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జల్లా సుదర్శన్ రెడ్డి, మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి,మాజీ ఎంపిపి బండి చిన్నరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గుమ్మా అమర్నాథ్ రెడ్డి , నిజాముద్దీన్, సర్పంచులు ఉమా ప్రభాకర్, ఉమాపతి రెడ్డి, కామసాని చెన్న కేశవరెడ్డి, నారాయణ, మాజీ సర్పంచ్ చిన్నప రెడ్డి, వైసీపీ నాయకులు చింతం రెడ్డి రామాంజులు రెడ్డి, శివ గంగాధర,వైసీపీ నాయకులు కరిమి శివ గంగిరెడ్డి, సుబ్బారాయుడు, శ్రీరాములు,భాస్కర్ రెడ్డి, నారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి, మాజీ వెంకటరమణ రెడ్డి, జల్లా మల్ రెడ్డి,మహేందర్, చంద్రశేఖర్ రెడ్డి, జాఫర్, గోపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ఐదేళ్ల పాలనలో రూపాయి అభివృద్ధికి నోచుకోలేదు

**: మంత్రి రామానాయుడు**

**రూ.1.50 కోట్లతో ఆచంట పాలకొల్లు ప్రధాన రహదారికి శంకుస్థాపన**

**పని చేసే కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి**





**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), న్యూస్, పోడూరు, అక్టోబర్ -25**: వైసిపి ఐదేళ్ల పాలనలో రూపాయి అభివృద్ధికి పాలకొల్లు నోచుకోలేదని రాష్ట్ర జలవనుర్ల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పదో వార్డు ఎస్సీ ప్రాంతంలో శనివారం రూ 1.50 లక్షలతో పాలకొల్లు-ఆచంట ప్రధాన సిమెంట్ రహదారి నిర్మాణ పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో రూపాయి అభివృద్ధి నోచుకోలేదని అటువంటప్పుడు ఆ పార్టీకి జరిగిన ఎన్నికల్లో ఏ విధంగా ఓటు వేశారో మీరే చెప్పాలన్నారు. ఇప్పటికైనా అబద్ధాలు అసత్య ప్రచారాలు చేసే మాయ మాటలను నమ్మకుండా పనిచేసే మంచి కూటమి ప్రభుత్వాన్ని, నాయకుడ్ని ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు. తాను ఎమ్మెల్యేగా గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, మళ్లీ నేడు కూటమి ప్రభుత్వంలో జరుగుతుందన్నారు. పాలకొల్లు పట్టణంలో దళిత వార్డుల్లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 45 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. రెండు వార్డులకు కలిపి 12 కోట్లతో పనులు చేశామన్నారు . ఒకనాడు దుర్వాసనతో మురికి కూపంగా ఆక్రమాలతో కనిపించే శంభుని చెరువుని అబ్దుల్ కలాం హెల్త్ పార్కుగా సుందరవనం గా నిర్మించామని, మరో 40 లక్షలతో పార్కును అభివృద్ధి చేశామని, పట్టణంలో 9, 12 వార్డుల్లో గల డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వతంగా తీర్చేలా పనులు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. గత టిడిపి ప్రభుత్వంలో 3.50 కోట్లతో భవనాన్ని నిర్మిస్తే గత ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెట్టకు పోగా కనీసం రంగులు కూడా వేయలేదు అన్నారు. 14 కోట్లతో దమయపర్తి మురుగు కాలువ ప్రక్షాళన, 15 కోట్లతో మంచినీటి పథకం పనులు చేపట్టామన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో టిడ్కో గృహాలను నిర్మిస్తే గత ప్రభుత్వం బ్యాంకులో తాకట్టు పెట్టి 5వేల కోట్లను పక్కదారికి మళ్ళించిందన్నారు. ముప్పై నలభై ఏళ్లు చెక్కుచెదరకుండా ఉండేలా పాలకొల్లు నుంచి పెనుమదం వరకు ఆర్ అండ్ బి రహదారిని సిమెంట్ సిమెంట్ రోడ్ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఇదొక్కటే కాదు పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మొదటి వరుసలో ఉంచాలనే ఉద్దేశంతోనే పెద్ద ఎత్తున అభివృద్ధికి నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నానని, అందులో భాగంగానే పాలకొల్లు పట్టణాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ది, కొల్లి కొండ ప్రసాద్, తుల రామలింగేశ్వరరావు, జక్కంపూడి కుమార్,బత్తుల మేరీ నిర్మల కుమారి, బుగ్గే ఆనంద్ బుగ్గే బాబురావు బుగ్గే రవి 30 సత్యనారాయణ పీతల ఆనంద్ కుమార్ బత్తుల శ్యామ్ శివ కుమార్ మీసాల రామచంద్రరావు చీర సత్యనారాయణ గోనేటి గణేష్ కొల్లు ఉదయ పవన్ కుమార్ నడిపల్లి రామాంజనేయులు పొట్నూరి వెంకట రమేష్ సంగుల విజయలక్ష్మి ఎర్రంశెట్టి దుర్గాభవాని ప్రసాదుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిలో మహారాష్ట్ర టాప్

దేశంలోని వివిధ రాష్ట్రాలతో పోలిస్తే అవినీతిలో మహారాష్ట్ర అగ్రస్థానంలో ఉందనే విషయం వెలుగులోకి వచ్చింది. దేశ వ్యాప్తంగా గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 2,875 అవినీతి కేసులు నమోదు కాగా ఒక్క మహారాష్ట్రలోనే ఏకంగా 795 కేసులు నమోదయ్యాయి. అదేవిధంగా ఈ ఏడాది అక్టోబరు రెండో తేదీ వరకు 530 అవినీతి కేసులు నమోదయ్యాయి. ఈ ఘటనల్లో 785 ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. దీన్ని బట్టి మహారాష్ట్రలో 28 శాతం అవినీతి కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. ఈ వివరాలు నేషనల్ క్రైం రికార్డు బ్యూరో (ఎన్సీఆర్బీ) విడుదల చేసిన జాబితా ద్వారా వెల్లడయ్యాయి.

**టీఎంసీ డీసీ అవినీతి కేసు సంచలనం**

థానే మున్సిపల్ కార్పొరేషన్ (టీఎంసీ) డిప్యూటీ కమిషనర్ శంకర్ పాటోలేను ఇటీవల అవినీతి కేసులో అరెస్టు చేశారు. ఈ ఘటన థానే, ముంబై సహా రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో ఎన్సీఆర్బీ విడుదల చేసిన అవినీతిపరుల జాబితా మరింత సంచలనం రేపింది. దీంతో విధినిర్వహణలో ఉన్న అధికారులు, మాజీ, రిటైర్డ్ ఐపీఎస్ అధికారులు మహారాష్ట్రపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.

**తరువాత స్థానాల్లో రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్**

సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ముడుపులు చెల్లించనిదే సామాన్యుల పనులు జరగవనేది జగమెరిగిన సత్యం. దీంతో అన్ని ప్రభుత్వ కార్యాలయాల గోడలపై అంచం తీసుకోవడం నేరం- ఇవ్వడం కూడా నేరమే అవుతుందని పెద్దపెద్ద అక్షరాలతో రాసిన దృశ్యాలు కనిపిస్తాయి. ఈ విషయం అందరికి తెలిసినా పనుల కోసం లంచం చెల్లించడం పరిపాటిగా మారింది. మరికొందరు అడిగినంత ఆమ్యామ్యా ఇవ్వలేక, అవినీతిని ప్రోత్సహించలేక అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు.




వారు పథకం ప్రకారం కాపు కాస్తారు. ఆ తరువాత లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకుని కేసులు నమోదు చేస్తారు. ఆ తరువాత వారిని అదుపులోకి తీసుకుని కోర్టులో ప్రవేశపెడతారు. ఇలా దేశవ్యాప్తంగా నమోదైన కేసుల వివరాలను ఏసీబీ అధికారులు ఎన్సీఆర్బీకి నివేదిస్తారు. రాష్ట్రాల వారీగా అవినీతి కేసుల సంఖ్యను విడివిడిగా తెలియజేస్తారు. ఇందులో భాగంగా ఇటీవల ఎన్సీఆర్బీ విడుదల చేసిన అవినీతి, లంచం కేసులకు సంబంధించి దేశంలోని వివిధ రాష్ట్రాలతో పోలిస్తే మహారాష్ట్ర అగ్రస్థానంలో ఉంది. ఈ నివేదిక ప్రకారం ఈ ఏడాది మహారాష్ట్రలో 795 కేసులు నమోదుకాగా ఆ తరువాత స్థానంలో రాజస్థాన్ (284), మూడో స్థానంలో కర్ణాటక (245), నాలుగో స్థానంలో గుజరాత్ (183) ఉన్నాయి. అయితే మహారాష్ట్రలోని వివిధ నగరాలు, జిల్లాల వారీగా పరిశీలిస్తే ముంబై, థానే సహా నాసిక్, పుణే, ఛత్రపతి సంభాజీనగర్ అవినీతిలో టాప్లో ఉన్నాయి.

**అక్కడ ఒక్క అవినీతి కేసు లేదు!**

ఈశాన్య భారతంలో ఉన్న ఎనిమిది రాష్ట్రాలలో అస్సాం, సిక్కిం మినహా అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, త్రిపుర, నాగాలాండ్లలో ఒక్క అవినీతి కేసు నమోదు కాలేదు. కాగా అస్సాంలో 91, సిక్కింలో కేవలం ఒక్కటే అవినీతి కేసు నమోదైనట్లు ఎన్సీఆర్బీ నివేదిక వెల్లడించింది.

## అభివృద్ధి కావాలా? ఆటవిక పాలనా?



బిహార్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఖగడియా జిల్లాలో అధికార, ప్రతిపక్ష నేతలు నేడు పోటాపోటీ ప్రచార సభలు నిర్వహించారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ'ను వ్యతిరేకించిందంటూ 'ఇండియా' కూటమిపై కేంద్రమంత్రి అమిత్ షా విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తించి, వారి స్వదేశానికి తరలిస్తామన్నారు. బిహార్లో జంగల్రాజ్ (ఆటవిక పాలన) తిరిగి వస్తుందా? లేదా రాష్ట్రం అభివృద్ధి మార్గంలో కొనసాగుతుందా? అనేది ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయన్నారు.

**పార్టీలకు వలస కార్మికుల గుబులు**

"చొరబాటుదారులను కాపాడేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్ని యాత్రలైనా నిర్వహించనివ్వండి. ఏం చేసినా.. వారిని ఆయన రక్షించలేరు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తిస్తాం. ఓటరు జాబితా నుంచి పేరును తొలగిస్తాం. వారి స్వదేశానికి పంపిస్తాం" అని అమిత్ షా స్పష్టం చేశారు. ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కేవలం తన కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నీతీశ్కుమార్ మాత్రం రాష్ట్ర సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఆర్జేడీ పాలనలో హత్యలు, దోపిడీలు తదితర అనేక నేరాలు యథేచ్ఛగా జరిగాయని, కానీ.. ఎన్డీయే హయాంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని చెప్పారు. జంగల్రాజ్ తిరిగి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకోవడం లేదన్నారు. కేవలం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, బిహార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు. ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు 20 రోజుల్లోపు చట్టం తీసుకొస్తామన్నారు. 20 నెలల్లో నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఖగడియాలోని గోగ్రీలో నిర్వహించిన ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. బిహార్ను నంబర్ వన్గా మార్చేందుకు.. పెట్టుబడులు తీసుకురావడం, విద్యను ప్రోత్సహించడం, వైద్య సౌకర్యాలను మెరుగుపర్చడం అవసరమని పేర్కొన్నారు.

## ఆ పదం పాక్కు ఎప్పటికీ వింతే



ప్రజాస్వామ్యం అనే పదం పాకిస్థాన్కు ఎప్పటికీ వింతేనని భారత్ దుయ్యబట్టింది. ఆ దేశం చట్టవిరుద్ధంగా ఆక్రమించిన ప్రాంతాల్లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలపై ఆందోళన వ్యక్తంచేసింది. వీటిని వెంటనే ఆపాలని డిమాండ్ చేసింది. ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడారు. ఈ సందర్భంగా పాక్ ఆక్రమిత కశ్మీర్లో ఆ దేశ సైన్యం ఆక్రమణ, అణచివేత, వనరులను చట్టవిరుద్ధంగా వినియోగించడం వంటి వాటిపై అక్కడి ప్రజలు తిరుగుబాటు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ ప్రాంతంలో జరుగుతున్న తీవ్రమైన మానవహక్కుల ఉల్లంఘనలను అంతం చేయాలని డిమాండ్ చేశారు. జమ్మూకశ్మీర్ భారత్లో విడదీయరాని భాగంగా ఉందని, ఎప్పటికీ ఉంటుందని ఆయన ఉద్ఘాటించారు. ఆ ప్రాంత ప్రజలు భారత ప్రజాస్వామ్యానికి అనుగుణంగా వారి ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఇది పాక్కు ఎప్పటికీ మింగుడుపడని విషయమని ఎద్దేవా చేశారు. ఇక, భారత్ వసుధైవ కుటుంబకం అని అన్నారు. ప్రపంచం మొత్తాన్ని ఒకే కుటుంబంగా చూడటం, అందరికీ న్యాయం, గౌరవం కోసం తన గొంతుకను వినిపిస్తోందన్నారు. ఈ సందర్భంగా రెండో ప్రపంచయుద్ధం తర్వాత అంతర్జాతీయ శాంతి, భద్రతకు ఆశాకిరణంగా యూఎన్ స్థాపించిన విషయాన్ని గుర్తుచేశారు. వలస రాజ్యాల నిర్మూలనకు సంస్థ ఎంతో కృషి చేసిందన్నారు.

## 'మహిళ వేషంలో బిన్ లాడెన్'

## మాజీ సీఐఏ అధికారి వెల్లడి

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ ఉ?గ్రవాది ఒసామా బిన్ లాడెన్కు సంబంధించిన ఒక వార్త ఇప్పుడు సంచలంగా మారింది. 2001, సెప్టెంబర్ 11 ఉగ్ర దాడులతో అమెరికాకు మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదిగా మారిన అల్ ఖైదా వ్యవస్థాపకుడు ఒసామా బిన్ లాడెన్.. మహిళ వేషంలో టోరా బోరా కొండల నుండి తప్పించుకున్నాడని కేంద్ర నిఘా సంస్థ(సీఐఏ) మాజీ అధికారి జాన్ కిరియాకౌ తాజాగా వెల్లడించారు. 2001లో టోరా బోరా కొండలలో అమెరికా దళాలు ఒసామా బిన్ లాడెన్ను పట్టుకునేందుకు ప్రయత్నించినప్పుడు, అతడు మహిళా వేషం ధరించి అక్కడి నుంచి తప్పించుకున్నాడని తెలిపారు. జాన్ కిరియాకౌ ఏఎన్ఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అమెరికా సైన్యంలో రహస్యంగా చొరబడిన అల్ ఖైదా కార్యకర్త సహాయంతో ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్.. మహిళ వేషం వేసుకుని, టోరా బోరా నుంచి తప్పించుకున్నాడని తెలిపారు. సీఐఏలో 15 ఏళ్లు పనిచేసి, పాకిస్తాన్లో ఉగ్రవాద నిరోధక కార్యకలాపాలకు నాయకత్వం వహించిన కిరియాకౌ, అమెరికాలో సైనిక శ్రేణుల్లో అల్ ఖైదా కార్యకర్తల చొరబాట్లను తెలియజేశారు. 9/11 దాడుల అనంతరం అమెరికా సంయమనంగా వ్యవహరించింది, ఆఫ్ఘనిస్తాన్లో బాంబు దాడులను చేపట్టేందుకు నెల్లాళ్లు వేచివుందన్నారు. ఈ తరుణంలోనే అల్ ఖైదా చొరబాటుదారునిగా తేలిన అనువాదకుడు ఉగ్రవాది బిన్ లాడెన్ తప్పించుకునేందుకు అవకాశం కల్పించాడని తెలిపారు. లాడెన్ తప్పించుకున్న ఘటన దరిమిలా యూఎస్ ఉగ్రవాద నిరోధక దృష్టి పాకిస్తాన్ వైపు మళ్లిందని జాన్ కిరియాకౌ తెలిపారు. ఈ నేపథ్యంలో అప్పటి పాకిస్తాన్ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్తో చర్చలు జరిగాయని, అతను అమెరికా నుంచి ఆర్థిక, సైనిక సహాయానికి బదులుగా దేశంలోకి యూఎస్ కార్యకలాపాలను అనుమతించాడని పేర్కొన్నారు. అదే సమయంలో సీఐఏ పాకిస్తాన్ గ్రూప్ లష్కరే తోయిబా, అల్-ఖైదా మధ్య గల సంబంధాలను గుర్తించిందన్నాను. ఇది అమెరికా నిఘా వ్యవహారాల్లో మైలురాయిగా నిలిచిందన్నారు. భారత్-పాక్ల గురించి మాట్లాడిన జాన్ కిరియాకౌ 2002లో భారతదేశం- పాకిస్తాన్ మధ్య యుద్ధం వస్తుందని అమెరికా నిఘా సంస్థలు భయపడ్డాయని, పార్లమెంట్ దాడి, ఆపరేషన్ పరాక్రమ్ సమయంలో పెరిగిన ఉద్రిక్తతలే దీనికి కారణమన్నారు. నాడు అమెరికా ఈ ముప్పును తీవ్రంగా పరిగణించిందని, అందుకే ఇస్లామాబాద్ నుండి అమెరికన్ కుటుంబాలను ఖాళీ చేయించామని అన్నారు. ఆ సమయంలో వాషింగ్టన్ దృష్టి అల్ ఖైదా, ఆఫ్ఘనిస్తాన్పైననే ఉందని, అందుకే భారతదేశ ఆందోళనలకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదని ఆయన వివరించారు. 2008 ముంబై దాడుల గురించి కిరియాకౌ మాట్లాడుతూ ఈ దాడుల వెనుక పాకిస్తాన్ మద్దతు కలిగిన కశ్మీరీ ఉగ్రవాద గ్రూపుల హస్తం ఉందని అమెరికా నిఘా సంస్థలు భావించాయన్నారు. పాకిస్తాన్.. భారతదేశంలో ఉగ్రవాదాన్ని వ్యాపింపజేస్తోందని ఆయన అన్నారు. పార్లమెంట్, ముంబై దాడుల తర్వాత భారత్ సంయమనం పాటించిందని, అయితే ఇప్పుడు భారత్ వ్యూహాత్మక సహనాన్ని కలిగి ఉండలేని స్థితిలో ఉందని ఆయన అన్నారు. ఎప్పుడు యుద్ధం వచ్చినా, భారత్ చేతిలో పాకిస్తాన్ ఓడిపోతుందని ఆయన కిరియాకౌ హెచ్చరించారు. నిరంతరం భారతీయులను రెచ్చగొట్టడంలో అర్థం లేదని ఆయన వ్యాఖ్యానించారు.

# ఖాకీ దుస్తుల్లో కదిలిన మానవత్వం: ప్రాణ దాతలుగా మారిన అన్నమయ్య పోలీసులు






'ఆరోగ్యమే మహాభాగ్యం' అంటూ పోలీసు కుటుంబాలకు మెగా వైద్య శిబిరం.

కార్యక్రమాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్

**రాయచోటి, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణలో ఒక పండుగ వాతావరణం నెలకొంది. విధులు, నిబంధనలు దాటి అక్కడి పోలీసులు మానవతా దృక్పథాన్ని ప్రదర్శించారు. సమాజ రక్షణలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 21 నుండి 31 వరకు జరుగుతున్న సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం అన్నమయ్య జిల్లా పోలీసులు ఒక అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అదే - రక్తదాన శిబిరం, ఉచిత మెగా వైద్య శిబిరం!.'రక్తదానం చేయండి-ప్రాణ దాతలు కండి' అనే ఎస్పీ గారి పిలుపుతో, ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు ఈ శిబిరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, "రక్తదానం అనేది ప్రాణ దానం చేసినట్లే. రోడ్డు ప్రమాదాలు, ప్రసవాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో రక్తం లేక ఎంతో మంది ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారు. వారి అవసరాలు తీర్చడానికే ఈ సంకల్పం," అని ప్రకటించారు. ఈ పిలుపుతో స్ఫూర్తి పొందిన ఏకంగా 100 మందికి పైగా జిల్లా పోలీసులు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు వచ్చారు. జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారితో పాటు, రాజంపేట ఏఎస్పీ శ్రీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్ గారు, మదనపల్లి డిఎస్పీ యస్ మహేంద్ర గారు, ఏఆర్ డీఎస్పీ యం. శ్రీనివాసులు గారు సహా పలువురు పోలీసు అధికారులు రక్తదానం చేసి సిబ్బందికి ఆదర్శంగా నిలిచారు. రక్తదానం చేసిన ప్రతి పోలీసునూ ఎస్పీ గారు అభినందించి, పండ్లు, జ్యూస్ బాటిళ్లను అందజేయడం విశేషం. "పోలీసు సిబ్బంది, వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటేనే, వారు శాంతి భద్రతలను మరింత సమర్థంగా కాపాడగలుగుతారు," అనే ఉద్దేశ్యంతో జిల్లా ఆసుపత్రుల ముఖ్య డాక్టర్ల సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సాధారణ బీపీ, షుగర్ పరీక్షలతో పాటు, అత్యంత ముఖ్యమైన దర్మటాలజిస్ట్, డెంటల్, గైనకాలజిస్టు, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, ఫిజీషియన్, ఆప్తమాలజిస్ట్ వంటి నిపుణులతో వైద్య పరీక్షలు చేయించారు. కుటుంబ సభ్యులు ఎంతో సంతోషంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శ్రీ ఆంజనేయులు గారి ఆధ్వర్యంలో ఈ మానవీయ సేవలో పాలుపంచుకున్న రాయచోటి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ గారు, సిఎస్ ఆర్ఎంఓ డాక్టర్ కిరణ్ కుమార్ గారు, ప్రభుత్వ వైద్యులు నవీన్ కుమార్, శైలేష్, మహేశ్వర రాజు, రామరాజు, నాగరాజు, మస్తాన్ రావు, ప్రశాంతి మరియు వైద్య సిబ్బందికి ఎస్పీ గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంలో అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి గారు, ఇతర సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, హొంగార్డు సిబ్బంది మరియు వారి కుటుంబాలు పాలుపంచుకున్నారు.

# రానున్న మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి



జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)** రానున్న మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు.శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వరదలు మరియు భారీ వర్షాల విపత్తు నిర్వహణ పై జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్ లు, మండల అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరానున్న మూడు రోజులు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నమయ్య జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ఇవ్వడం జరిగిందని, ఈ నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి అందరూ ఉద్యోగులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా రెవెన్యూ శాఖ డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులందరినీ అప్రమత్తంగా ఉండేలా చూడాలని, శిధిలావస్థలో ఉన్న భవనాలను, పాఠశాలలను గుర్తించి, ఆ ప్రదేశంలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఎత్తైన ప్రదేశాలను సురక్షితమైన ప్రదేశాలను ముందుగానే గుర్తించి ముందు జాగ్రత్త ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. గ్రామ పరిధిలో ఉన్న వాగులు, వంకలు ప్రవాహ తీవ్రతను ముందుగానే గుర్తించి ఎటువంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా వీఆర్వో, వీఆర్ఏ ఇతర మండల పంచాయతీ శాఖల అధికారుల పరిధిలో ఆటోలో మైకల ద్వారా, దండోరా రూపంలో ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేసే విధంగా చూడాలన్నారు. ప్రతిరోజు వర్షపాత నమోదును ఎప్పటికప్పుడు మండల జిల్లా స్థాయిలో తెలిసే విధంగా చూడాలని సంబంధిత శాఖను ఆదేశించారు. భారీ వర్షం కారణంగా పశువులు, గొర్రెలు, మేకలను వాగులు వంకలు దాటే సమయంలో పై నుండి వరద నీరుని ప్రవహించే ప్రదేశాలలో వెళ్లకుండా పశువుల కాపర్లు చూసే విధంగా వారికి అవగాహన కల్పించేలా పశుసంవర్ధక శాఖ అధికారులు, గ్రామస్థాయి వ్యవసాయ అధికారులు పనిచేయాలన్నారు. కోతకు వచ్చిన పంటలను వాయిదా వేసుకునేలా, పండించిన ధాన్యాన్ని భద్రపరిచే విధంగా రైతులకు మండల, జిల్లా స్థాయిలో ఉన్నటువంటి అధికారులు అవగాహన కల్పించి ఎలాంటి పంట నష్టం జరగకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను సూచించారు. కుంటలు, చెరువులు 80 శాతం నిండిన చెరువులను గుర్తించి ఇరిగేషన్ శాఖ వారు పర్యవేక్షించి వాటిని గుర్తించి జిల్లా స్థాయి అధికారులకు ఎప్పటికి అప్పుడు సమాచారాన్ని చేరవేయాలని, అలాగే ఆ చెరువులకు గండి పడే ప్రదేశాలను గుర్తించి, ఇసుక బస్తాలను ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఏర్పాట్లును ప్రతి మండల స్థాయిలో చేసుకోవాలని, ముందస్తుగా మండల గ్రామ స్థాయిలో జెసిబి ఓనర్ల ఫోన్ నెంబర్లను సేకరించి వారు అన్నివేళలా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామ మండల స్థాయి అధికారులకు తెలిపారు. అన్ని రిజర్వాయర్ లలో నీటి నిల్వలపై నిత్యం పర్యవేక్షణ చేయాలన్నారు. ఆరోగ్యశాఖ వారిని జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండేలా చూడాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వాటిని అరికట్టుటకు తగు జాగ్రత్తలు తీసుకొని, మందుల కొరత లేకుండా చూడాలని, సురక్షిత శిబిరాలను ఏర్పాటు చేసే ప్రాంతంలో ప్రత్యేక టీం లను ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీలలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తొందరలో డెలివరీ అయ్యే గర్భిణీ స్త్రీలను దగ్గరలో ఉన్న వారిని అత్యవసరమైతే పీహెచ్సీలకు తరలించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని వైద్య శాఖ అధికారులు ఆదేశించారు. ముందస్తు సురక్షిత ప్రాంతాలను ఎంపిక చేసే ప్రదేశాలలో అవసరమైతే ప్రజలను ఆ ప్రాంతాలలో ఉంచే సమయంలో స్త్రీలకు, పురుషులకు ప్రత్యేక ఏర్పాట్లు, వారికి భోజన, త్రాగునీటి సౌకర్యం సానిటేషన్ తదితర ఏర్పాట్లకు బాధ్యత గల సిబ్బందిని కేటాయించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, పంచాయితీ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ మరియు ఇతర శాఖల వారితో సమన్వయం చేసుకొని అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రజలను అప్రమత్తం చేస్తూ, వారికి కావలసిన మందులు ఉండేలా చూడాలన్నారు. పాఠశాలలలో , పాత భవనాలను గుర్తించి పిల్లలకు సురక్షితంగా ఉండేలా చూడాలన్నారు. తల్లితండ్రులు పిల్లలనుచెరువులు,కుంటలు,కాలువలలో నీరు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఈతకు వెళ్లకుండా చూడాలని అన్నారు. జిల్లాలో విద్యుత్ సరఫరా సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే దాని పరిష్కరించే విధంగా చూడాలన్నారు. మండల, గ్రామ పరిధిలోని లోతట్టు ప్రాంతాలను, వాగులు, వంకలు సమస్యాత్మకమైన ప్రదేశాలను గుర్తించే విధంగా మండల గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు నివేదికలను సంబంధిత పై అధికారులకు చేర్చలన్నారు.మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తూ ఏలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులకు అనుగుణంగా కావలసిన ఏర్పాట్లను, కావలసిన పరికరాలను, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను, గజ ఈతగాళ్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని పోలీసు, అగ్నిమాపక అధికారులకు ఆదేశించారు.ప్రతి శాఖ లో జిల్లా అధికారులు నియోజకవర్గ స్థాయి, మండల స్థాయిలో ప్రత్యేక టీములుగా ఏర్పాటు చేసి ఎప్పుడు అందుబాటులో ఉండే విధంగా వారి సెల్ నెంబర్లను కంట్రోల్ రూమ్ నందు నమోదు చేసి ఉంచాలని తెలిపారు.గ్రామ, మండల స్థాయిలలో ప్రజలకు త్రాగునీటికి వర్ష భావ పరిస్థితుల్లో కరెంటుకోత ఏర్పడితే వాటిని నివారించేందుకు చర్యల్లో భాగంగా గ్రామ, మండల, పట్టాణ ప్రాంతాలలో త్రాగునీటి ట్యాంకులను ముందుగానే శుభ్రం చేసి వాటిని పూర్తిస్థాయిలో నింపాలని, అవసరం ఉన్నచోట జనరేటర్ సహాయంతో నిరంతరం నిరుఅదించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. గుంతలు, కాలువలు, వాగులు వంతెనలు వద్ద అధికంగా ప్రవహించే ప్రాంతాలలో , అలాగే పట్టణ ప్రాంతాలలో నాళాలలో గుంత ఎక్కువగా ఉన్న ప్రాంతంలో, వాహనాల మళ్లింపు ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు మున్సిపల్ కమిషనర్లు తాసిల్దార్లు ఇతర సంబంధిత అధికారులు ఏర్పాటు చేయాలని, ఏదైనా ప్రమాదం, విపత్తు సంభవించే అవకాశం ఉన్న జరిగిన వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ కూడా తెలియజేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి , డిఆర్ఓ మధుసూదన్ రావు, అడిషనల్ ఎస్పీ మనోజ్ రామ్ నాథ్ హెగ్డే, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ , డిపిఓ , వ్యవసాయ శాఖ , డిఎంహెచ్ఓ , ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, పశుసంవర్ధక శాఖ హార్టికల్చర్ అధికారులు,తహశీల్దార్లు, లు, వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం, నీటిపారుదల, విద్యుత్, పంచాయతీ, అగ్నిమాపక శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27 న జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరగనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజి ఆర్ ఎస్) కార్యక్రమం రద్దు

జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్



**రాయచోటి, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)** ఈ నెల 27 న సోమవారం జిల్లాలో అధిక వర్షపాతం కురిసే అవకాశం ఉన్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించవలసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమం రద్దు అయినందున, అర్జీదారులు జిల్లా పోలీస్ కార్యాలయానికి రావొద్దని ఎస్పీ గారు కోరారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు భద్రతపై అన్నమయ్య జిల్లా పోలీసుల విస్తృత అవగాహన



**రాయచోటి, అక్టోబరు 25 (ప్రజా జ్యోతి)** రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు తప్పనిసరిగా నియమాలు పాటించాలని అన్నమయ్య జిల్లా పోలీసులు స్పష్టం చేశారు. కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి ఉత్తర్వుల మేరకు శనివారం జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డుభద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం, తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటారు. వేగంగా, ఓవర్‌లోడ్ చేసి వాహనాలు నడపవద్దు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దు కఠినచర్యలు ఉంటాయి. నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం అని, ప్రమాదాలను తగ్గించవచ్చని పోలీసులు తెలిపారు.

## ఆకేపాడులో భూ సమస్యలను పరిష్కరిస్తాం

అర్హులైన అందరికీ న్యాయం చేస్తాం

రాజంపేటటిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు



**రాజంపేట అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)** ఆకేపాడు ప్రాంతంలో అర్హులందరికీ న్యాయం చేస్తూ భూ సమస్యలను పరిష్కరిస్తామని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజుగారు తెలియజేశారు. శనివారం రాజంపేట టీడీపీ పార్టీ కార్యాలయంలో పలువురు ఆకేపాడు ప్రాంతంలో ఎదుర్కొంటున్న భూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామనీ, అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.

## - వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు వివరాలను ఉమీద్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలి....

- వక్ఫ్ ఆస్తులను కాపాడటం ప్రతి ముతవల్లి, కమిటీ సభ్యుని బాధ్యత...
- డిసెంబర్ 6 లోపు వక్ఫ్ ఆస్తుల నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి...
- రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేశాం...
- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్



**నెల్లూరు బ్యూరో అక్టోబర్ 25(ప్రజా జ్యోతి న్యూస్ )** నూతనంగా అమల్లోకి వచ్చిన ఉమీద్ యాక్ట్ ప్రకారం, రాష్ట్రంలోని అన్ని వక్ఫ్ ఆస్తులు, మసీదులు, దర్గాలు, మదరసాలు తప్పనిసరిగా డిజిటల్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వక్ఫ్ సంస్థల నిర్వాహకులకు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పిలుపునిచ్చారు. ప్రతి వక్ఫ్ సంస్థ తమ జిల్లాలోని ఇన్స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్ కార్యాలయాన్ని సంప్రదించి అవసరమైన పత్రాలతో రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఉమీద్ పోర్టల్ ద్వారా వక్ఫ్ ఆస్తుల వివరాలు, ఆక్వాఫ్ జాబితా, కొత్త వక్ఫ్ రిజిస్ట్రేషన్, ఆక్వాఫ్ రిజిస్టర్ నిర్వహణ, ముతవల్లి ఖాతాల సమర్పణ, ఆడిట్ రిపోర్ట్ ప్రచురణ, మరియు వక్ఫ్ బోర్డు సమావేశాల నిర్ణయాలు, విధానాలు, నిర్ణయాల ప్రచురణ సమగ్రంగా నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. ఈ పోర్టల్‌లో నమోదు చేయబడిన ఆస్తుల వివరాలు ప్రభుత్వ డేటాబేస్‌లో భద్రపరచబడతాయని తెలిపారు. తద్వారా వక్ఫ్ భూములపై అక్రమ ఆక్రమణలు, మోసపూరిత రిజిస్ట్రేషన్లు అరికట్టబడతాయని స్పష్టం చేశారు. నమోదు కాని వక్ఫ్ ఆస్తులు చట్టపరంగా వివాదాస్పద భూములుగా పరిగణించబడతాయని వాటికి వక్ఫ్ బోర్డు నుండి రక్షణ లేదా సహాయం లభించదని అన్నారు. పూర్వీకులు వక్ఫ్ ఆస్తులు ఉమ్మత్‌కు ఇచ్చిన పవిత్ర అమానత్ అని, వాటిని కాపాడటం ప్రతి ముతవల్లి, కమిటీ సభ్యుని ధార్మిక మరియు చట్టబద్ధ బాధ్యత అని గుర్తు చేశారు. ఉమీద్ పోర్టల్‌లో నమోదు చేయడం మన సమాజ భవిష్యత్తును కాపాడే కర్తవ్యమని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వక్ఫ్ సంస్థలు 2025 డిసెంబర్ 6లోపు తమ ఆస్తుల నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. దీని కొరకు మే నెలలోనే రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేశామని తెలిపారు. నమోదు ప్రక్రియలో ఎవరికైనా ఏమైనా సందేహాలు ఉన్నా, ఏదైనా సహాయం కావాలన్న హెల్ప్ లైన్ నెంబర్ o919490044933 కు సంప్రదించాలని కోరారు.

# శిక్షల శాతం పెంచడమే లక్ష్యంగా కడప జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపియస్



**అక్టోబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** కేసుల్లో నిందితులకు శిక్షలు పడి బాధితులకు సరైన న్యాయం అందేలా పోలీసుల సహకారంతో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కృషి చెయ్యాలి. జిల్లా లో నమోదు అయ్యే ముఖ్యమైన కేసులలో ముద్దాయిలను రిమాండ్ చేసే విషయం లోను, రిమాండ్ ఖైదీలను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కోర్టులో హాజరు పరిచే విషయమై, అదే విధంగా కేసు విచారణ సందర్భంగా ఎదురయ్యే న్యాయ పరమైన సమస్యల గురించి, జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదై కోర్టుల్లో వివిధ దశల్లో పెండింగ్ ట్రయల్ కేసులు మరియు అక్విటల్ కేసులు సంబంధించిన పలు విషయాలపై, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం లో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ జిల్లా లో నమోదైన ముఖ్యమైన కేసులలో దర్యాప్తులు మొదలు నుండి కోర్టులలో ఆ కేసులు పూర్తి అయ్యేంతవరకు వచ్చే విషయాల పై, సాంకేతిక లోటుపాట్లతో కోర్టులో కేసులు వీగిపోకుండా నిందితులకు శిక్షలు పడేందుకు తీసుకోవలసిన చర్యలు, కేసులు ఫైలింగ్ చేసే విధానం తదితర విషయాలను చర్చించారు. తీవ్రమైన నేరాల్లో కోర్టు విచారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియ చేసారు. అలాగే కేసుల నమోదు నుండి, వ్యవస్థీకృత నేరాల దర్యాప్తులు, సాక్ష్యాల సేకరణ, ప్రాపర్టీ సీజ్ మరియు అట్టాచ్మెంట్, కోర్ట్ లలో ట్రయల్ జరిగే సమయంలో తలెత్తే సందేహాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నివృత్తి చేశారు. పోలీస్ అధికారులు కేసుల దర్యాప్తులు, ట్రయల్స్ ను వేగవంతం చేయాలని, నిందితులకు సంబంధించిన వారెంట్లు, సమన్లను సత్వరమే అమలుపరచి, సాక్షులను సరియైన బ్రీఫింగ్ తో కోర్టు లో హాజరు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని, కోర్ట్ ట్రయల్ ప్రతి దశలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు మరియు పోలీసు అధికారులు సమన్వయంతో గుడ్ ట్రయల్ మానిటరింగ్ చేస్తూ కేసుల్లో శిక్ష పడే విధంగా పని చేయాలని కోరారు. కోర్టు లైజన్ సిబ్బంది పోలీసు స్టేషన్‌కు, న్యాయస్థానాల మధ్య అనుసంధానంగా వ్యవహరిస్తూ నిబద్ధతతో పనిచేయాలని, కోర్టుకు సంబంధించిన ఎలాంటి రికార్డులు పెండింగ్‌లో పెట్టవద్దని, ఎప్పటికప్పుడు రికార్డులను చెక్ చేసుకోవాలని సూచించారు. ఎప్పుడైతే నేరం చేసిన వారికి శిక్ష పడుతుందో అప్పుడే బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని తద్వారా ప్రజలకు పోలీసులపై, న్యాయస్థానంపై నమ్మకం కలుగుతుందని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ శ్రీమతి ఖదీరున్ బీ, కోర్ట్ మానిటరింగ్ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఎస్.వినయ్ కుమార్ రెడ్డి, జిల్లాకు సంబందించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు మరియు కోర్టు మానిటరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎర్రజెండా ముద్దుబిడ్డ గుజ్జుల ఈశ్వరయ్య అభినందన సభకు తరలిరావాలి



**బద్వేలు అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నూతన రాష్ట్ర కార్యదర్శిగాఎన్నికైన కడప జిల్లా ఉద్యమాల ముద్దుబిడ్డ ,అట్టడుగు వర్గాల ఆరాధ్యదైవం గుజ్జుల ఈశ్వరయ్య కు కడప పట్టణంలో ఏర్పాటు చేసే ఆత్మీయ అభినందన సభకు ప్రతి కామ్రేడ్ తరలిరావాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ బద్వేలు ఏరియా కార్యదర్శి పిడుగుమస్తాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలు సహాయ కార్యదర్శి ఇమ్మానుయేలు అభిమానులకు, శ్రేయోభిలాషుల కు, పిలుపునిచ్చారు. శనివారం బద్వేలు పట్టణంలోని జెవిభవనంలో భారత కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన కడపకు వస్తున్న నూతన రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య గారు మొదటిసారి కడప జిల్లా కు విచ్చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినంద సభకు బద్వేలు ఏరియా పరిధిలోని అన్ని మండలాల నుండి పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు కార్యవర్గ ,కౌన్సిల్ సభ్యులు, అభిమానులు, అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కడపలో జరిగే అభినందన సభకు తరలిరావాలని తెలియజేస్తున్నాం. అలాగే వంద బైకులతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ. ఏరియా కార్యవర్గ సభ్యులు జివెల్ నరసింహ. నాగేష్. పోరుమామిళ్ల మండల కార్యదర్శి రవికుమార్, గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య, అట్లూరు మండల కార్యదర్శి శేషారెడ్డి, బి. కోడూర్ మండల సహాయ కార్యదర్శి విజయ రావు, కాశినాయన మండల కార్యదర్శి సనమాల చెన్నయ్య, కలసపాడు మండల నాయకులు జాకోబ్ పట్టణ సహాయ కార్యదర్శి నాగరాజు. నాగేశం పట్టణ నాయకులు వెంకటేష్. ఓబులేష్ ఏఐవైఎఫ్ నాయకులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాలతోనే ఉద్యోగం సాధ్యం



గుమ్మనూరు నారాయణస్వామి

**గుంతకల్లు అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):** ప్రస్తుతం జాబ్ మార్కెట్ అనుగుణంగా యువత నైపుణ్యాలు సముపార్జించాలని, అప్పుడే కెరీర్ పరంగా ప్రపంచవ్యాప్త అవకాశాలను అందిపుచ్చు కోవచ్చనీ తెలుగుదేశంపార్టీ గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి,శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, కే.సీ హరి కుమార్ అన్నారు. శనివారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధి సంస్థ మరియు కళాశాల సంయుక్త ఆధ్వర్యం లో జాబ్ మేళా నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడుతూ యువతకు ఉద్యోగాల కల్పనకు ఈ లాంటి జాబ్ మేళాలు దోహదపడతా యన్నారు.కావున నిరుద్యోగ యువత వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు .జాబ్ అవకాశాలు ఎక్కడ వచ్చినా సరే వేరే ఆలోచన లేకుండా ఉద్యోగంలో చేరి నైపుణ్యాన్ని పెంచుకో వాలన్నారు. యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఎంతటి కష్ట తరమైన పని కూడా విజయ వంతం అవుతుందని,యువత లక్ష్యసాధన దిశగా అడుగులు వేయాలని వారు కోరారు. నైపుణ్యాలతోనే ఉద్యోగం సులువుగా సాధించవచ్చును అన్నారు.మరిన్ని జాబ్ మేళాలు ఈ నియోజకవర్గంలో నిర్వహించి నిరుద్యోగ యువ తకు ఉపయోగపడాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ బహుళ జాతి కంపెనీలు యాసెంచర్, యాక్సిస్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్,ఎల్ ఎం ఎస్ వంటి మరికొన్ని 20 కంపెనీల సంస్థ ప్రతినిధులు ముఖా ముఖి నిర్వహించి ఉద్యోగా లకు ఎంపిక చేసుకున్నారు.ఈ జాబ్ మేళాలో మొత్తము 504 మంది నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూలో పాల్గొనగా 268 మంది ఎంపిక య్యారు.వీరికి నియామక పత్రాలను ఏపీ ఎస్ఎస్డీసీ జిల్లా అభివృద్ధి అధికారి ప్రతాపరెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వెంకటేశ్వ ర్లు,రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా అభివృద్ధి అధికారి ప్రతాపరెడ్డి,రాష్ట్ర యాదవ ఫెడరేషన్ సంస్థ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్,ఏపీ ఎస్ఎస్ డిసి ప్రతినిధులు తిలక్,శ్రావణి, మహేష్,లోకేష్, గౌస్,కంపెనీ ప్రతినిధులు, ఇతర తెలుగుదే శం నాయకులు,కౌన్సిలర్లు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శిథిలా వవస్థకు చేరుకున్న ఇండోర్ స్టేడియం నిర్మించి, ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా కృషి చేయండి:

ఉపాధ్యాయులు



**గుంతకల్లు అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఎస్ జె పి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిథిలా వవస్థకు చేరుకున్న ఇండోర్ స్టేడియం నిర్మించి, ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా కృషి చేయాలని ఎస్ జె పి ప్రభుత్వ ఉన్నంత పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఇతర బోధన సిబ్బంది ఎమ్మెల్యే క్యాంప కార్యాలయంలో గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ని కలిసి విన్నవించారు.ఈ సందర్భంగా ఎస్ జె పి పాఠశాలలో ఉన్న మీటింగ్ హాల్ ను ఆడిటోరి యంగా మార్చి అభివృద్ధి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే నిర్మాణాలు మొదలుపెట్టి ప్రస్తుతం శిథిలావ స్థకు చేరుకునే అనేక అసాంఘి క కార్యక్రమాలకు నిలయంగా మారిన ఇండోర్ స్టేడియం ను పరిశీలించి నిర్మాణం పూర్తి చేసి గుంతకల్లు పట్టణ మరియు పురపాలక ప్రజలకు పూర్వవైభవం తీసుకురావా లని వారు కోరారు. సానుకూలంగా స్పందించిన గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని పోయి, కచ్చితంగా ఇండోర్ స్టేడియం పనులు పూర్తిచేసే గుంతకల్లు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తా మని హామీ ఇచ్చారు.

## వరికుంటపాడు.. వైకుంటపురం...వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల. రద్దీ...





**వరికుంటపాడు, అక్టోబర్ 25(ప్రజా జ్యోతి న్యూస్)** నాగుల చవితి మరియు కార్తీక మాసం సందర్భంగా వరికుంటపాడు సమీపంలోని వైకుంటపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగింది. స్వామివారి దర్శనం కోసం ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.దేవస్థానం అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలను సమకూర్చారు. దర్శనానికి వచ్చే భక్తుల కోసం క్యూలైన్‌లు, తాగునీటి సదుపాయం, విశ్రాంతి కోసం షెడ్లు ఏర్పాటుచేశారు. అదనంగా, భక్తుల సేవార్థం అన్నదానం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.భక్తులు స్వామివారిని దర్శించుకుని కార్తీక మాసంలో భాగంగా ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. ప్రాంతీయ పోలీసులు రాకపోకలు సజావుగా సాగేందుకు భద్రతా ఏర్పాట్లు చేశారు.

## మన వార్డు మన బాధ్యత కార్యక్రమం



**ఆళ్లగడ్డ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్** ఎస్ డి పి ఐ (సోషియల్ డెమొక్రటిక్ పార్టీ అఫ్ ఇండియా )ఆళ్లగడ్డ అసెంబ్లీ ఆధ్వర్యంలో శనివారం నాడు "మనవార్డుబిమనబాధ్యత కార్యక్రమం" ద్వారా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని సర్వే నిర్వహించడం జరిగింది. ఆళ్లగడ్డ మండలం పెద్ద కందుకూరు గ్రామంలో నాలుగో వార్డులో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. నంద్యాల జిల్లా ఎస్ డి పి ఐ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ కలాం, కార్యదర్శి టి.కరిముల్లా , జిల్లా కమిటీ సభ్యులు జాఫర్,ఆళ్లగడ్డ అసెంబ్లీ అధ్యక్షులు ముక్తార్ భాష జనరల్ సెక్రటరీ ఫక్రుద్దీన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అసెంబ్లీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ప్రజలలోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని, ప్రజాభివృద్ధి కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలకు ముందుగా రావాల్సిన బాధ్యత ఉన్నదని తెలియజేయడం జరిగింది.

## కార్తిక మాంసంలో నాగుల చవితి ప్రత్యేక పూజలు....



**వరికుంటపాడు అక్టోబర్25 (ప్రజాజ్యోతి ప్రతినిధికె. సంతోష్ )**నాగుల చవితి మరియు కార్తీక మాసం సందర్భంగా వరికుంటపాడు వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల స్వామివారి దర్శనం కోసం ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు అర్వ్చతలు నిర్వహించారు. దేవస్థానం అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలను సమ కూర్చారు. దర్శనానికి వచ్చే భక్తుల కోసం క్యూలైన్‌లు, తాగునీటి సదుపాయం, విశ్రాంతి కోసం షెడ్లు ఏర్పాటుచేశారు. భక్తుల సేవార్థం అన్నదానం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ప్రాంతీయ పోలీసులు రాకపోకలు సజావుగా సాగేందుకు భద్రతా ఏర్పాట్లు చేశారు.

# సుషుమ్న క్రియా యోగ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎంపీ వేమిరెడ్డి....

**– నవంబర్ 4న విపిఆర్ కన్వెన్షన్ సెంటర్లో జరగనున్న కార్యక్రమం...**
**– ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి..**



**నెల్లూరు బ్యూరో అక్టోబర్ 25(ప్రజా జ్యోతి న్యూస్)** సుషుమ్న క్రియా యోగా ధ్యానం ద్వారా మానసిక, ఆధ్యాత్మిక ప్రశాంతత చేకూరుతుందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు అన్నారు. ఈ మేరకు శనివారం నెల్లూరులోని ఆయన నివాసంలో సుషుమ్న క్రియా యోగా ధ్యానం కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 4న సాయంత్రం 5 గంటలకు నెల్లూరులోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్లో పూజ గురువులు శ్రీశ్రీశ్రీ ఆత్మానందమయి అమ్మ గారిచే సుషుమ్న క్రియా యోగ ధ్యాన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. స్పిరిచ్యువల్ నాడికి సంబంధించిన ఈ యోగ క్రియ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. క్రియా యోగ ద్వారా మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక ఆనందం లభిస్తుందని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి సుమారు వెయ్యి మంది పాల్గొంటున్నారని జిల్లా వాసులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి ఎంతో సహకరిస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమం ద్వారా క్రియా యోగా విశేషాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. నవంబర్ 4 ని జరిగే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో లాయర్ పత్రిక సంపాదకులు అధినేత శివప్రభాత్ రెడ్డి, నిర్వాహకులు శ్రుత కీర్తి, ప్రశాంతి, శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం....

ఏపిడి మృదుల



**సీతారామపురం అక్టోబర్ 25(ప్రజా జ్యోతి న్యూస్)** ఉపాధిహామీ ఆఫీసును ఉదయగిరి క్లస్టర్ ఏపీడీ మృదుల శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈకేవైసీ చేయించుకోకపోతే ఆ కార్డు వాడుకలో ఉండదన్నారు. పనికివెళ్లేందుకు అనర్హులుగా మిగులు తారన్నారు. జాబ్ కార్డు కలిగినవారందరూ ఫీల్డ్ అసిస్టెంట్ల దగ్గర ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. అనంతరం గ్రామాల వారీగా గుర్తించిన పనుల పైన, జరుగుతున్న అభివృద్ధిపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించి ఉపాధి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి యొక్క ఫీల్డ్ అసిస్టెంట్ తప్పనిసరిగా ఈ కేవైసీ ప్రక్రియను త్వరితగతిగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. అదేవిధంగా మండలంలోని ప్రజలు కొందరు వివిధ పనులను నిమిత్తమై పక్క రాష్ట్రాలలో గాని మరియు పక్క ప్రాంతాలలో గాని ఉండేవారిని కూడా ఫీల్డ్ అసిస్టెంట్లు సొంత గ్రామానికి పిలిపించి వారికి కూడా ఈకేవైసీ నమోదు చేయాలని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్నటువంటి పలు రకాల పనులను త్వరగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులను గుర్తింపు ప్రక్రియ కూడా ప్రారంభించి ఆయా గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగినదన్నారు. శ్రామికులకు ప్రతిరోజు పని కల్పించాలన్నారు. ఎవరు ఎటువంటి అవకతవకలకు పాల్పడిన ,వృత్తిపట్ల అశ్రద్ధతో ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్యామల మరియు టిఏలు సురేంద్ర ,హరిబాబు మరియు సీఈవో రవి మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కర్లపాలెం పంట పొలాలను ఆర్డీవో గ్లోరియా పరిశీలన

రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచన



**బాపట్ల అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ గ్లోరియా కర్లపాలెం గ్రామంలోని పంట పొలాలను శనివారం పరిశీలించారు. మంతా తుఫాను ప్రభావంతో ఈ నెల 29 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. పంట పొలాలలో నీరు నిల్వ ఉండకుండా వీలైనంత త్వరగా డ్రైనేజ్ చర్యలు తీసుకోవాలని చెప్పారు, నీరు నిల్వ ఉండటం వల్ల పంటలకు నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డీవో గ్లోరియా రైతులను కోరారు. డ్రైనేజ్ లేదా వర్షపు నీటి సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. తరువాత ఆమె మండల వ్యవసాయ అధికారిని పంట నష్టం వివరాలు అడగగా, ప్రస్తుతానికి మండల పరిధిలో ఎటువంటి పంట నష్టం జరగలేదని తెలిపారు. ఆర్డీవో రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని, వర్షాల కారణంగా సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించేలా సూచనలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏడిఏ ధనరాజు, తహసిల్దార్ మెహర్ కుమార్, ఆర్ ఐ శ్రీనివాసరావు, అగ్రికల్చర్ ఆఫీసర్ సత్యానంద్, ఏ ఈ ఓ సుదర్శన్ రావు, వి ఏఏ బాజీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి....



**రుద్రవరం అక్టోబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్**-మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి. భారీ వర్షాలతో మొక్కజొన్న, వరి పంటలు నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మండల కేంద్రం రుద్రవరం సమీపంలో రైతులు రోడ్లపై ఆరబెట్టిన మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు పండించిన పంటలు గిట్టుబాటు ధర లేక భారీగా నష్టపోతున్నారు అన్నారు. రైతులు ఎకరానికి 25 నుంచి30 వేల దాకా పెట్టుబడులు పెట్టి పంటలుసాగు చేశారన్నారు. భారీ వర్షాల కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. మొక్కజొన్న పంటలను ప్రైవేటు వ్యాపారులు క్వింటా రూ 1600 అడుగుతున్నారన్నారు. దీంతో పెట్టిన పెట్టుబడులు కూడా రాక రైతులు నష్ట పోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వము రైతులకు ఇచ్చిన హామీ ప్రకారము మొక్కజొన్న పంట రూ 2400 మద్దతు ధరను ప్రకటించారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం మద్దతు ధరతో ఇంతవరకు మొక్కజొన్న పంటను కొనుగోలు చేయలేదన్నారు. ప్రభుత్వము స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలన్నారు. ప్రస్తుతం కురిసిన వర్షాలకు కోతదశలో ఉన్న వరి పంట కూడా నేలకు ఒరిగిందన్నారు. ఈ పంటను కూడా ప్రభుత్వము మద్దతు ధరతో కొనుగోలు చేయాలన్నారు. అలాగే దెబ్బతిన్న పంటలకు అలాగే దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వము నష్టపరిహారము ప్రకటించాలన్నారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు రైతులు ఉన్నారు.

## పెనుమదంలో ఇంటింటికి జి ఎస్టీ పై అవగాహనపత్రాల పంపిణీ.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 25.** పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని పోడూరు మండలం పెనుమదం లో మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై ప్రతి ఇంటికి జీఎస్టీ పై అవగాహన కలిగేలా తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి నాయకులు పత్రికలు పంచారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు, ఎంపీటీసీ మానుకొండ శ్రీధర్ , పోడూరు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కుసుమ ఆడమ్స్, పెనుమదం బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జ్ దొమ్మేటి గిరి కుమార్ బూత్ కన్వీనర్ దేవరపు పద్మ సాధికార మిత్ర, సేవా మిత్రలు పాల్గొన్నారు.

## పీఎంఎంవీవై పై అవగాహన తప్పనిసరి.

ఐసీడిఎస్ సూపర్వైజర్ షేక్ షాను.



**సీతారామపురం అక్టోబర్ 25(ప్రజా జ్యోతి న్యూస్)** ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకంపై అంగన్వాడీ కార్యకర్తలు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఐసీడిఎస్ సూపర్వైజర్ షేక్ షాను అన్నారు. ఆమె శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అర్హులైన గర్భిణీలు పాలిచ్చే తల్లులను పి ఎం ఎం వి వై పథకంలో చేర్పించేలా చేయడం అంగన్వాడీ కార్యకర్తల ప్రధాన బాధ్యత అన్నారు. పథకం లక్ష్యాలు, ఆర్థిక ప్రయోజనాలు,అర్హత ప్రమాణాలు, దరఖాస్తు ప్రక్రియపై సమగ్రంగా వివరించి అవగాహన కల్పించారు. మొదటి బిడ్డ కోసం ఆర్థిక, పోషకాహార మద్దతును అందించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమన్నారు. తొలి విడతగా ఏ ఎన్ సీ చేయించుకున్న తర్వాత రూ.3వేలు, రెండో విడత రూ. 2వేలు బిడ్డ పుట్టిన తర్వాత మొదటి 14 వారాల రోగనిరోధకత పూర్తయ్యాక ఇస్తారన్నారు. మొదటి బిడ్డకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి పురమిత్ర యాప్ పై అవగాహన కల్పించండి

మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి




**బద్వేల్ అక్టోబర్ 25 ( ప్రజా జ్యోతి న్యూస్)** పురపాలక కార్యాలయం నందు మెప్మా సిబ్బందితో మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పురమిత్ర యాప్ గురించి యస్ హెచ్ జీ మెంబర్స్ తో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు పీఎం స్వానిధి లోన్ లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మనమిత్ర (వాట్సాప్ గవర్నెన్స్) ద్వారా అందే వాట్సాప్ సేవల గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు పురపాలక సంఘానికి చెందిన అన్ని రకాల పన్నులు చెల్లించే విధంగా బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో కమీషనర్ తో పాటు మేనేజర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, మెప్మా సీఎంఎం , సీవో లు మరియు ఆర్పీ లు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో తులబందుల సురేష్...



**సీతారామపురం అక్టోబర్ 25(ప్రజా జ్యోతి న్యూస్)** మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ పరిధిలోని నాలుగు అంగన్వాడీ కేంద్రాలకు తులబందుల సురేష్ శనివారం చేయూత అందించారు. కేంద్రంలో చిన్నారులు కూర్చునేందుకు 49 కుర్చీలు, సామాన్లు భద్రపరుచుకునేందుకు 4 బీరువాను ఐసీడీఎస్ సిబ్బందికి అందించారు. సొంత గ్రామంలో ప్రజలకు ఎంతో కొంత సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేయడం జరిగినదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు, అయ్యవారిపల్లి మాజీ సర్పంచ్ పిన్నిబోయిన రమణయ్య మరియు జనసేన నాయకులు గాంధీ ,స్థానిక పంచాయతీ కార్యదర్శి మాల్యాద్రి మరియు పలువురు కూటమి నాయకులు తిరుపతయ్య మరియు అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా

సీఎంఆర్ఎఫ్:ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు:( అక్టోబర్ 25 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని శనివారం చెక్కులు, ఎల్.ఓ.సీల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు.అలాగే గొల్లపూడిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో 47 మందికి సీఎంఆర్ఎఫ్ రీఎంబర్స్ మెంట్ చెక్కులను, నలుగురికి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లను, సీఎం చంద్రబాబు నాయుడు సందేశ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ...సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందిస్తున్నామని,ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. అలాగే లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు.కూటమి ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నుంచి సత్వరం ఆర్థికసాయం అందుతుందన్నారు.ప్రజా ప్రభుత్వానికి ప్రజల దీవెనలు ఉండాలని కోరారు.అలాగే రెడ్డిగూడెం మండలంలోని ఏడుగురికి రూ.2,20,209లు, మైలవరం మండలంలోని 20 మందికి రూ.9,53,901లు, జి.కొండూరు మండలంలోని 9 మందికి రూ.5,31,295లు, ఇబ్రహీంపట్నం మండలంలోని ఏడుగురికి రూ.4,33,981లు, విజయవాడ రూరల్ మండలంలోని నలుగురికి రూ.2,44,357లు మొత్తం 47 మందికి రూ.23,83,743లు మంజూరైనట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వెల్లడించారు.ఇవికాక మరో నలుగురికి రూ.4,20,000లు లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద వైద్య సేవలు, శస్త్రచికిత్సల నిమిత్తం ఆర్థికసాయం మంజూరు అయినట్లు వెల్లడించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన విద్యార్థుల భవిష్యత్ కోసం కొత్త వసతులు



**బాపట్ల అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ (ఐ.ఏ.ఎస్) పేర్కొన్నారు. పర్చూరు మండలం ఉప్పుటూరు గ్రామంలో రూ.530.60 లక్షలతో నిర్మించబోయే ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల (బాలురు)కు అదనపు వసతుల నిర్మాణ పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థి చదువుకోవడం ప్రభుత్వ ముఖ్య సంకల్పం. అమ్మకువందనం పథకం ద్వారా ప్రతి తల్లి ఖాతాలో సంవత్సరానికి రూ.15 వేలు జమ అవుతున్నాయి. విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతోంది అని తెలిపారు.గిరిజన విద్యార్థుల కోసం రూ.530 లక్షల వ్యయంతో కొత్త వసతి గృహ గదులు నిర్మాణం జరుగుతుందన్నారు, పనులను నాణ్యతతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కలెక్టర్, ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు.తరువాత కలెక్టర్, ఎమ్మెల్యే ఉప్పుటూరులో నిల్వ ఉన్న పొగాకు మండేలును పరిశీలించి రైతుల సమస్యలు విన్నారు. పొగాకు రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం కామర్నేని వారి పాలెంలో గ్రామస్థులతో సమావేశమై, గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత అని సూచించారు.కలెక్టర్, అక్కడి ప్రాథమిక సహకార సంఘాన్ని కూడా పరిశీలించి, పొగాకు గ్రేడింగ్ పనులు, బిల్లుల చెల్లింపుల సమస్యలను విచారించి త్వరితగతిన పరిష్కరించనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి, తహశీల్దార్, ఎంపీడీఓ, పలు మండలాధికారులు పాల్గొన్నారు.

# వివర్స్ కాలనీ మైదాణంలోని షెడ్ల తొలగింపు ఘటనపై బుట్టా రేణుక పరామర్శ





## చిరు వ్యాపారులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటా భరోసా

**ఎమ్మిగనూరుఅక్టోబర్ 26(ప్రజా జ్యోతి):**స్థానిక పట్టణంలోని వివర్స్ కాలనీ మైదానంలో వైడబ్ల్యుసిఎస్ సొసైటీ వారు ఏర్పాటు చేసిన వ్యాపార షెడ్లను మున్సిపల్ అధికారులు రాత్రి వేళ ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా తొలగించడం పట్ల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ అధికారులు కోర్టు ఉత్తర్వులున్నాయని చెబుతున్నప్పటికీ,ఆ ఉత్తర్వుల ప్రకారం చట్టబద్ధంగా ముందుగా వ్యాపారులకు నోటీసులు ఇవ్వడం, వారికి సరైన సమయం ఇవ్వడం, వారి సమక్షంలోనే చర్యలు తీసుకోవడం తప్పనిసరిగా ఉండాలని రేణుక సూచించారు. కానీ, ఆ విధంగా కాకుండా రాత్రికి రాత్రే షెడ్లను తొలగించడం వల్ల అనేక పేద మరియు మధ్యతరగతి చిరు వ్యాపారులు తీవ్రమైన ఆర్థిక నష్టానికి గురయ్యారని, వారిలో అనేక కుటుంబాలు ఇప్పుడు రోడ్డున పడ్డ పరిస్థితి ఉందనితెలిపారు.ప్రమాదకరంగా కూల్చివేత జరగడంతో తమ కూరగాయలు,సామాన్లు కూడా కోల్పోయిన వ్యాపారులు ఎదుర్కొంటున్న కష్టాలను స్వయంగా ప్రత్యక్షంగా పరిశీలించారు. బాధిత వ్యాపారులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. వారికి ఆత్మస్థైర్యం నింపుతూ మీకు న్యాయం జరిగే వరకు నేను అండగా ఉంటాను. మున్సిపల్ అధికారులు తక్షణమే మీకు వ్యాపారం చేసుకునేందుకు ప్రత్యామ్నాయ స్థలం కేటాయించి, మీ ఆర్థిక నష్టాన్ని పూడ్చేలా చర్యలు తీసుకోవాలి అని స్పష్టం చేశారు.అలాగే, బుట్టా రేణుక మున్సిపల్ కమిషనర్ ని చరవాణి ద్వారా సంప్రదించి, పేద వ్యాపారులకు మున్సిపల్ పరిధిలోనే మరొక అనుకూలమైన స్థలం ఇవ్వాలని, అలాగే ఆర్థికంగా నష్టపోయిన వారికి తగిన పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఘటనలు ఇకముందు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం జాగ్రత్తగా వ్యవహరించాలనీ కోరారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు , వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్ , నియోజకవర్గ స్థాయి నాయకులు కేఆర్ మురహరి రెడ్డి, జిల్లా చేనేత అధ్యక్షులు ఎంకే శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మంతా తుపాన్‌పై బాపట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తం

**కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్ పర్యవేక్షణలో సన్నాహాలు**

**బాపట్ల అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మంతా తుపాన్ ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు బాపట్ల జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో శనివారం కలెక్టరేట్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. తీవ్రతరమైన ఈ తుపాన్ ప్రస్తుతం సముద్రంలో తీరానికి 900 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని చెప్పారు. దీని ప్రభావంతో ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు బాపట్లతో పాటు పల్నాడు, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అక్టోబర్ 28 రాత్రి 9 నుంచి 11 గంటల మధ్యలో ఏపీ తీరం దాటే అవకాశం ఉందని వివరించారు.ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సీఎస్, డీజీపీ అన్ని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులను, గ్రామస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. ప్రజలు భయపడవద్దని, కానీ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టరేట్‌లో 24 గంటల కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. తుపాను ప్రభావంతో 100 నుంచి 120 కిమీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉండటంతో పాఠశాలలకు సెలవులు ప్రకటించినట్లు తెలిపారు.కార్తీక మాసంలో పవిత్ర స్నానాలకు వెళ్లే భక్తులు వాతావరణాన్ని పరిశీలించి వెళ్లాలని సూచించారు.జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ మాట్లాడుతూ,రానున్న ఐదు రోజులు బాపట్ల జిల్లా తీవ్ర తుపాను ప్రభావాన్ని ఎదుర్కోనుందని తెలిపారు. సహాయక చర్యల కోసం ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామని,



ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు జిల్లా కేంద్రంలో సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. జాతీయ, రాష్ట్ర రహదారుల్లో వాహనాలకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే ట్రాఫిక్ డైవర్షన్‌లు అమలు చేస్తామని, రిలీఫ్ సెంటర్లలో పోలీసులు తగిన బందోబస్తు కల్పిస్తారని వెల్లడించారు.


## రైతుల పక్షాన భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్** వర్షం కారణం వల్ల పంట నష్టం జరిగిన రైతుల గురించి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. నియోజకవర్గంలో వర్షం కారణం వల్ల నష్టపోయిన పంటను అంచనా వేయమని అధికారులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.కోసి ఆరబెట్టిన ధాన్యం సుమారు 1,35,355 క్వింటల్స్ పంట మరియు కోత దశలో ఉన్న పంట సుమారు 88040 క్వింటాలు పంట వర్షానికి తడిసి నష్టం జరిగిందని అధికారులు అంచనా వేయడం జరిగింది. అంచనా వేసిన పంట నష్టాన్ని ప్రభుత్వం ద్వారా(మార్కుఫెడ్) కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఫోన్ ద్వారా ముఖ్యమంత్రి తో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియచర్చించడం జరిగింది. ముఖ్య మంత్రి చంద్రబాబు స్పందించి తడిచిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కి ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్ మరియు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. నష్టపోయిన ప్రతి రైతులకు న్యాయం జరుగుతుంది కావునా రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేయడం జరిగింది.

## కరెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని ఏఈ నాగేంద్ర కి వినతి పత్రం ఇచ్చిన డివైఎఫ్ఐ నాయకులు

**గుంతకల్లు అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ధోనిముక్కల రోడ్డు నందు కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని డి 1 ఏఈ నాగేంద్ర కు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు ఆధ్వర్యంలో కాలనీవాసులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. డివైఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు మాట్లాడుతూ పట్టణంలోని ధోనిముక్కల రోడ్డు నందుగల 12వ లేఅవుట్ నందు సుమారుగా 30 కుటుంబాల వరకు నివాసం కలిగి ఉన్నాయి.ఆ ప్రాంతంలో కరెంటు సదుపాయం లేక అక్కడున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ఏ సమయానికి ఏం జరుగుతుం దని భయ ఆందోళనకు గురవు తున్నారు గత ప్రభుత్వంలో కొంతమంది ఇల్లులు నిర్మాణం పూర్తి చేసుకొని ఇప్పుడు అక్కడే కాపురం చేస్తూ ఉన్నా రు.ఆ కుటుంబాలు రాత్రి సమయంలో ఇంటికి చేరుకోవ డానికి మరియు పట్టణ శివారు ప్రాంతం కావడంతో పాములు భయం మరియు ఆ ఇంట్లో పిల్లలు చదువుకోవడానికి కూడా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు కాబట్టి వెంటనే ఆ కుటుంబాలకు కరెంట్ సౌకర్యం కల్పించాలని డి1 ఏఈ నాగేంద్ర కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పౌరుల సంఘం చంద్ర,డివైఎఫ్ఐ నాయకులు నాగిరెడ్డి,కాలనీ వాసులు సీనా,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎగువ అహోబిలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న భవనాసి నది



**ఆళ్లగడ్డ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండలం అహోబిలం నల్లమల అటవీ ప్రాంతంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు భవనాసి నది ఉధృతంగా ప్రవహిస్తున్నది. దీనితో నవ నరసింహ క్షేత్రాలలోని ఒకటి అయిన శ్రీ పావన నరసింహస్వామి (పామి లేటయ్య) ఆలయానికి వెళ్లే మార్గంలో నది ఉధృతంగా ప్రవహించడంతో శనివారం వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. జీపులు , ట్రాక్టర్లలో వెళ్ళిన భక్తులు నది ప్రవాహం అధికంగా ఉండటంతో వెనకకు తిరిగి వచ్చారు. నీటి ప్రవాహం తగ్గినంతవరకు భక్తులు పావన క్షేత్రానికి వెళ్లరాదని దేవస్థానం అధికారులు సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏమ్మెల్యే గొండు శంకర్

**జి సిగడాం, ప్రజా జ్యోతి న్యూస్:** ఇటీవల జరిగిన తూర్పు కాపు రాష్ట్రా అధ్యక్షులు మక్కా సాయిబాబు నాయుడు మేనకోడలు లావణ్య, జి సిగడం. మండలం నడిమివలస గ్రామ సర్పంచ్ బాలి రమేష్ ల వివాహ అనంతరం వారి స్వగృహ వద్ద నూతన వధూవరును శ్రీకాకుళం శాసన సభ సభ్యులు గొండు శంకర్ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారి ఇరువురుకి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు ఐ.టి.డి.పి జిల్లా అధ్యక్షులు ప్రధాన విజయరామ ,బైరి సర్పంచ్ బైరి చిన్నారావు , తెలుగు యువత నాయకులు రెడ్డి గిరిజశంకర్ ,పున్నాన శరత్ కుమార్ ,బాలి అప్పసూరి ,అబోతుల జగన్నాథం , బాలి చిన్నారావు , మక్కా గిరిబాబు , కె సత్యనారాయణ తదితరలు పాల్గున్నారు.



## కాకర్ల మధుసూదన్ గారి నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

**దుత్తలూరు అక్టోబర్ 25(ప్రజా జ్యోతి న్యూస్)** దుత్తలూరు మండల కేంద్రంలో కాకర్ల మధుసూదన్ గారి నూతన గృహప్రవేశ మహోత్సవం ఎంతో వైభవంగా, ఆనందోత్సాహాలతో జరిగింది. ఈ సందర్భంగా గౌరవ ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి, తమ సాన్నిధ్యంతో వేడుకకు మరింత అందాన్ని చేకూర్చారు.ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు మధుసూదన్ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త గృహం వారి జీవితాలలో శాంతి, సౌఖ్యం, అభివృద్ధి మరియు ఆనందాలను నింపాలని ఆకాంక్షించారు. ఆయన మాట్లాడుతూ, “ఇల్లు అనేది మన జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి. కృషి, పట్టుదలతో సాధించిన ప్రతి విజయాన్ని ఇలాంటి సంతోష క్షణాలు మరింత అర్థవంతం చేస్తాయి” అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు బంధుమిత్రులు, స్నేహితులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వర్షం రైతుల పాలిట శాపం...






**చింతకొమ్మదిన్నె మండలంలో నెలకొరిగిన వరి పంట....!**
**కడప జిల్లాలో కురుస్తున్న నిరవధిక వర్షాల కారణంగా....**
**వరి పంటలు నేలకొరిగి రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు....!**
**పట్టించుకోని అధికారులు...?**
**ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు...!**

**చింతకొమ్మదిన్నె అక్టోబర్ 25(ప్రజా జ్యోతి)** కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలంలోని ఇప్పెంట గ్రామపంచాయతీ అగ్రహారం గ్రామానికి చెందిన లక్ష్మి నారాయణ అనే రైతు తన రెండు ఎకరాల పొలానికి వర్షాలు సరిగా పడతాయో లేదో అని ఇటీవల 2 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి బోరు వేయించాడు ఈ బోరు సాయంతో రెండు ఎకరాల భూమిలో వరి పంట వేశాడు. పంట సాగు చేసిన ఆయన, దానికి సుమారు ?70,000 వరకు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. పంట పుష్కలంగా దిగుబడి ఇస్తుందని, దాదాపు ?1,50,000 వరకు ఆదాయం వస్తుందని దాని వలన భూమి కోసం ఖర్చు పెట్టిన అప్పు కొంత మేరకు తీర్చవచ్చు అని ఆశించగా, అకాల వర్షం కారణంగా ఒక ఎకరం వరి పంట పూర్తిగా నేలమట్టమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వర్షాల కారణంగా దాదాపు ?70,000 నష్టం వాటిల్లిందని, ప్రస్తుతం మిగిలిన పంటతో పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాకపోవచ్చని లక్ష్మీనారాయణ తెలిపారు. అంతేకాకుండా ఇంత పెద్ద నష్టం జరిగినా సచివాలయ సిబ్బంది గానీ, మండల వ్యవసాయ అధికారులు గానీ తమను పట్టించుకోలేదని ఆయన వాపోయారు. అధికారులు చూసినా "మాకు ఏమి తెలియదు" అన్నట్టు వెళ్లిపోవడం విచారకరమని పేర్కొన్నారు.మండలంలో పలువురు రైతులు కూడా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా వరి, చామంతి, అరటి వంటి పంటలు విస్తృతంగా దెబ్బతిన్నాయి. కానీ అధికారులు స్పందించకపోవడం పట్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు."రైతే రాజు, దేశానికి అన్నం పెట్టేది రైతు" అటువంటి రైతును అన్ని విధాల ఆదుకుంటాం ఆపన్న హస్తం అందిస్తామని ప్రభుత్వం చెప్పినా, ఆచరణలో రైతు సమస్యలు పట్టించుకోవడంలేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చంద్రబాబు పేదలకు ప్రాణభిక్ష పెడుతున్నారు.







**- పేద ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు...**
**- 86 మందికి సిఎంఆర్ఎఫ్ ద్వారా 1 కోటి 10 లక్షల విలువైన చెక్కులు పంపిణీ...**
**- కోవూరు నియోజకవర్గంలో 17 నెలలలో 473 మంది అనారోగ్య పీడితులకు 5 కోట్ల 53 లక్షల ఆర్థిక సహాయం...**
**- నెల్లూరు పార్లమెంట్ పరిధిలో 44 మందికి 1 కోటి 10 లక్షలు అందించాం...**
**- ముఖ్యమంత్రి సహాయనిధి అనేది కూటమి ప్రభుత్వం పేదలకు అందిస్తున్న వరం...**
**- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**

**కోవూరు అక్టోబర్ 25(ప్రజా జ్యోతి న్యూస్)** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని పేద ప్రజల బాధలు అర్థం చేసుకున్న మానవతావాదిగా అభివర్ణించారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఆమె నివాసంలో కోవూరు నియోజకవర్గం మరియు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అనారోగ్య పీడితులకు ఆమె ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు 18 విడత ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని 86 మందికి 1 కోటి 10 లక్షల విలువైన చెక్కులు అందించారు. నెల్లూరు పార్లమెంట్ పరిధికి చెందిన మరో నలుగురికి 14 లక్షల 33 వేల చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 17 నెలల వ్యవధిలో కోవూరు నియోజకవర్గంలో 473 మంది అనారోగ్య పీడితులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా 5 కోట్ల 53 లక్షల ఆర్థిక సహాయం అందచేసినట్టు తెలిపారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ద్వారా నెల్లూరు పార్లమెంట్ పరిధిలో 44 మందికి 1 కోటి 10 లక్షల సిఎంఆర్ఎఫ్ అందించామన్నారు. ఆసుపత్రి బిల్లులు చూసి భయపడి ఇక తమకు దిక్కెవరిని కుములి పోతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆశాజ్యోతిగా నిలిచిందన్నారు. అనారోగ్యం పాలై ఆర్థికంగా చితికిపోయిన లక్షలాది కుటుంబాలకు సిఎం చంద్రబాబు నాయుడు గారు పెద్ద దిక్కుగా ఆదుకుంటున్నారన్నారు. గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, క్యాన్సర్ వంటి తీవ్రమైన రోగాలతో బాధపడుతున్న ఎంతో మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందించి, వారి ప్రాణాలను కాపాడుతున్న ముఖ్యమంత్రి కోవూరు ప్రజానీకం తరుపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి అనేది కూటమి ప్రభుత్వం పేదలకు అందిస్తున్న వరంగా పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారనుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోవూరు, ఇందుకూరుపేట, విడవలూరు, కొడవలూరు, బుచ్చిరెడ్డి పాళెం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు, మండల సమన్వయకర్తలతో పాటు యూనిట్, క్లస్టర్ ఇంచార్జిలు మరియు తెలుగుదేశం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం.

**ఆచంట నియోజకవర్గంలో**
**ఈనెల 28న భారీ ర్యాలీ. పోస్టర్లను ఆవిష్కరించిన వైసీపీ శ్రేణులు.**

**పోడూరు, అక్టోబర్ 25,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల 'ప్రజా ఉద్యమం'లో భాగంగాఈనెల 28న జరిగే నియోజకవర్గ ర్యాలీ పోస్టర్లను పోడూరు మండలం తూర్పుపాలెంలోని వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో శనివారం ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశాలపై ప్రజాప్రతినిధులు, వైసీపీ ముఖ్య నాయకులు కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు ఖండవెల్లి వాసు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోడూరు మండల జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో మెడికల్ విద్యను ప్రైవేటీకరణ వైపు నెడుతోందని,దీనితో వైద్యం పేదలకు దూరమయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ అన్యాయ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ సంఘటితంగా నిలబడి, 28వ తేదీన ఆచంట నియోజకవర్గ కేంద్రంలో జరగబోయే భారీ ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పార్టీ అధినేత వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, అక్టోబర్ 10 నుండి నవంబర్ 22 వరకు 60 వేల సంతకాల సేకరణ కార్యక్రమం కొనసాగనున్నట్టు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో 28వ తేదీన జరగబోయే ర్యాలీకి సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల కన్వీనర్లు పిల్లి నాగన్న, గూడూరి దేవేంద్రుడు, జక్కం శెట్టి చంటి, నల్లిమెల్లి బాబిరెడ్డి,పార్టీ నాయకులు గుబ్బల వీరబ్రహ్మం,కర్రీ వేణుబాబు, సుంకర సీతారాం, పోతుమూడి రామచంద్రరావు, కోట వెంకటేశ్వరరావు ,మానేపల్లి సుబ్బారావు, పిల్లి రుద్రప్రసాద్ ,దంపన బోయిన బాబురావు, పులిదిండి వెంకటేశ్వరరావు, ముత్యాల నాగేశ్వరరావు,కేసరపు గణపతి ,పూరెల శ్రీను,దాట్ల చంటి రాజు,భూపతి రాజు



శ్రీనివాస్ రాజు, పెనుమత్స విశ్వనాథరాజు,బుర్ర రవికుమార్, చింతపల్లి గురు ప్రసాద్, దొంగ దుర్గాప్రసాద్, కీర్తి తాతాజీ, సత్తి ముత్యాల నాగేశ్వరరావు,విష్ణు కుమార్ రెడ్డి,వెలగల శ్రీనివాసరెడ్డి,కొవ్వూరి వేణుమాధవ్,పలివెల శ్రీను, గారగా నాగ సూర్య, కంకిపాటి దేవిడ్,తమానం పూడి ఈశ్వర్ రెడ్డి,ఎడ్ల రత్న రాజు,కుడిపూడి సుబ్రహ్మణ్యం,ఏడిది చక్రపాణి, ఖండవల్లి బాబురావు,సరిపెల్లి సూర్య తేజ, గుడిమెట్ల ఎల్లారెడ్డి, పుచ్చకాయల వెంకట్రావు కుసుమే రాంబాబు,బోసు పాముల శ్రీను, మేడపాటి చినరాజు,చించినాడ నరసింహస్వామి,కాటన్ సురేష్ కుమార్,మారంపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వృద్ధురాలిని ఆదుకున్న స్వచ్ఛంద సేవా సంస్థలు

**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 25** కర్నూలు జిల్లా వెల్దుర్తి గ్రామం కురువ వీధి నాలుగో వార్డు కి చెందిన బోయ లక్ష్మి దేవి ఆరోగ్యం సరిగా లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న విషయం వెల్దుర్తి విలేకరుల ద్వారా తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ,మరియు రెడ్ క్రాస్ సేవా సంస్థ వారు స్థానిక తిక్క తాత గుడి దగ్గర హైదరాబాదు నుండి శబరిమలై కు పాదయాత్ర వెళుతున్న అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేసిన వైద్య శిబిరం దగ్గరకు ఆమెను పిలిపించి రెడ్ క్రాస్ ఫ్యామిలీ కిట్టును మరియు హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహనాయుడు కొంత నగదును ఆర్థికంగా సహాయం చేసి అందించారు. బోయ లక్ష్మి దేవి తీవ్ర అనారోగ్యంతో ఉందని ఆమె శారీరకంగా పూర్తి బలహీన పడిందని సరైన వైద్యం కోసం వారి బంధువులు కృషి చేయాలని కోరారు.ఏదైనా సహకారం కావాలంటే అందిస్తామని వారు తెలిపారు. ఆమెను ఆదుకోవడానికి వెల్దుర్తి లోని స్వచ్ఛంద సంస్థలు నాయకులు కూడా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు, రెడ్ క్రాస్ ఈసీ మెంబర్ మాజీ ట్రెజరర్ రఘునాథ్ రెడ్డి, హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహనాయుడు, వెల్దుర్తి రెడ్ క్రాస్ అధ్యక్షులు పోతులూరి ఆచారి, తదితరులు పాల్గొన్నారు.




## నవంబర్ 5 నాటికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 సర్వేను వేగవంతం చేయాలి

**- సర్వేయర్లకు ఆదేశాలు జారీ చేసిన ఎంపిడిఓ వాసుదేవ రావు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 2.0 లో భాగంగా హౌసింగ్ సర్వేను వేగవంతం చేయాలని ఎంపిడిఓ వాసుదేవ రావు సచివాలయం సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో గల సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైతే ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి స్తలం కలిగి ఉన్నారో వారికి ఇల్లు మంజూరు చేయుటకు గాను క్షేత్ర స్థాయిలో ఆవాస్ ప్లస్ యాప్ ను ఉపయోగించి క్షేత్రస్థాయిలో సర్వేను పూర్తి చేసేందుకు సర్వేయర్లను నియమించడం జరిగిందన్నారు. వచ్చే నెల నవంబర్ 5 వ తేదీ లోగా సర్వేను పూర్తి చేయాలని ఆదేశాల జారీ చేశారు. సర్వేయర్లు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీల్లో ఇంటింటికీ వెళ్ళి సర్వే చేసి వివరాలను ఆవాస్ ప్లస్ యాప్ లో పొందుపరచాలని తెలిపారు.

## శ్రీ ఘటిక సిద్ధేశ్వరం ఆలయంతో ప్రత్యేక పూజలు నిర్వహించిన హౌసింగ్ పిడి వేణుగోపాల్.




**సీతారామపురం అక్టోబర్ 25(ప్రజా జ్యోతి న్యూస్)** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఘటిక సిద్దేశ్వర ఆలయంలో నెల్లూరు జిల్లా హౌసింగ్ పీడీ వేణుగోపాల్ శనివారం నాగుల పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థి రోజున నాగుల చవితి పండుగ జరుపుకోవడం ఆనవాయితీ అని ఆయన అన్నారు. ఆయనకు స్థానిక ఆలయ పూజారులు మరియు అర్చకులు సాధారణ ఆహ్వానం తెలిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సిద్దేశ్వర ఆలయ విశిష్టత గురించి తెలియజేశారు.అనంతరం ఆయనకు తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట హౌసింగ్ డిఈ పీరా మరియు సివెల్టిసి రాధ మరియు ఏఈలు వెంకటేష్, షరీఫ్ మరియు ఇంజనీర్ అసిస్టెంట్ ప్రవీణ్ మరియు వర్క్ ఇన్స్పెక్టర్లు చెన్నరాయుడు,హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27,28 వ తేదీలలో పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ లకు సెలవు

**-జిల్లా ఇంచార్జి కలెక్టర్**

**అక్టోబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మొంథా తుపాను నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, మరియు అంగన్వాడీ కేంద్రాలకు ఈ నెల 27,28 వ తేదీలలో (సోమవారం మంగళ వారం)సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## వీ.ఓ.ఏ.ల కాలపరిమితి సర్క్యులర్ (516/2022) రద్దు నిర్ణయం పై కర్నూలులో విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు.





**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబరు 25** ఏపీ వెలుగు వి.ఓ.ఏ (యానిమేటర్స్) ఉద్యోగులు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు.ముఖ్యంగా సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సీఎంకు కృతజ్ఞత ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఏపీ వెలుగు వి.ఓ.ఏ.యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రభుదాస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవరాజు మీడియాతో మాట్లాడుతూ,గత 20 ఏళ్లుగా వి.ఓ.ఏ.లు రాజకీయ ఒత్తిడికి గురయ్యారన్నారు.మూడు సంవత్సరాల కాల పరిమితి పేరుతో మేము భయభ్రాంతులలో ఉన్నాం.గత వైసీపీ ప్రభుత్వంలో ఎవరు పట్టించుకోలేదు.సీఎం చంద్రబాబునాయుడు మాత్రమే మాకు న్యాయం చేస్తారని ఆశించాం అని పేర్కొన్నారు అంతేకాకుండా,గౌరవ సలహాదారులు దండు బాలస్వామి రామలింగప్ప,రాష్ట్ర మాజీ వి.ఓ.ఏ.అధ్యక్షుడు మద్దిలేటి,జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయుడు,లక్ష్మి,మహిళా వి.ఓ.ఏ.లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు.

# నెల రోజుల్లో భూ ఆక్రమణలు వెలుగులోకి తెప్పిస్తాం

- ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్

**అక్టోబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** భూమిలేని ప్రతి పేదవాడికి అసైన్మెంట్ ద్వారా పట్టా ఇప్పించడమే నా లక్ష్యం-ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్. బ్రహ్మంగారి మఠం మండలంలో విచ్చలవిడిగా బోగస్ ఆన్లైన్లో జరిగాయి. మండల అభివృద్ధి కార్యాలయంలో రెవిన్యూ అధికారులతో సమావేశం. బ్రహ్మంగారిమఠం మండలంలో భూములు లేనిటు వంటి పేదవారు చాలామంది ఉన్నారు అన్నారు. గతంలో రెవెన్యూ కార్యాలయంలో పనిచేసిన కొందరు అధికారులు డబ్బులు తీసుకొని విచ్చలవిడిగా భోగస్ ఆన్లైన్లు చేయడం జరిగిందన్నారు. బోగస్ ఆన్లైన్ లు, భూ కబ్జాదారుల నుండి భూములను పేదలకు పంచాలని ఆలోచనతో అసెంబ్లీ సమావేశంలో ప్రజాప్రతినిధుల దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగినది అన్నారు. జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకు వెళ్లడంతో కలెక్టర్ గారు స్పందించి మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను ఏర్పాటు చేయడం జరిగినది అన్నారు. స్పెషల్ అధికారికి విఆర్వోలు సహకరించకపోవడంతో భూ కబ్జాలను వెలికి తీయడం లో నిర్లక్ష్యం జరిగిందన్నారు. ఒక నెలలో భూ కబ్జాలు, బోగస్ ఆన్లైన్ లో వెలికి తీసేందుకు కోసం రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. కొందరు నాకు దృష్టికి తెచ్చినటువంటి వివరాల మేరకు 2450 మంది బోగస్ ఆన్లైన్లో ద్వారా భూములను ఎక్కించుకోవడం జరిగినది. 4890 ఎకరాలు బోగస్ ఆన్లైన్లో జరిగినట్లుగా నా దృష్టికి రావడం జరిగిందన్నారు. నా దృష్టికి వచ్చిన వివరాలే ఇలా ఉంటే అధికారులు నిక్కచ్చితగా సర్వే చేసి విచారణ చేసినట్టయితే వేల ఎకరాల ప్రభుత్వ భూమి భూ కబ్జాదారుల నుండి ప్రభుత్వం తీసుకొని భూమిలేని పేదలకు పంచడానికి అవకాశం ఉంటుందన్నారు.కొందరు వ్యక్తులు తాహసిల్దారు సంతకాలనే ఫోర్జరీ చేసి డీకేటి పట్టాలు పాస్ పుస్తకాలు సృష్టించి విచ్చలవిడిగా ఆన్లైన్ చేసినట్లుగా తెలిసిందన్నారు. అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్డీవో కి తెలిపారు. తక్షణమే రెవెన్యూ అధికారులు నెల రోజుల్లోపు కమిటీలుగా ఏర్పాటు చేసుకొని భూ ఆక్రమణలను వెలికి తీసి రిపోర్టు సిద్ధం చేయాలని అధికారులకు తెలిపారు. ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా భూ ఆక్రమణలు వెలికి తీయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఎవరైనా బెదిరింపులకు పాల్పడిన వెంటనే నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, బ్రహ్మంగారిమఠం తాహసిల్దారు కార్తీక్, స్పెషల్ ఆఫీసర్ శిరీష, ఎంపీడీవో రామచంద్రారెడ్డి, వీఆర్వోలు, సర్వేర్లు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సొసైటీ చైర్మన్ సాంబ శివ రెడ్డి, టిడిపి నాయకులు ఎస్ఆర్ శ్రీనివాసులురెడ్డి, పోలిరెడ్డి, కానాల మల్లికార్జున్ రెడ్డి, పూజ శివ తదితర నాయకులు పాల్గొన్నారు.



# బాపట్లలో ఎక్సైజ్ సురక్ష యాప్ అవగాహన

ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

**బాపట్ల అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలోని సూర్యలంక రోడ్‌లో ఉన్న మిత్ర వైన్స్ మద్యం దుకాణంలో శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు విక్రయిస్తున్న మద్యాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నకిలీ మద్యం విక్రయాలను అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం రూపొందించిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నకిలీ మద్యం నియంత్రణలో టెక్నాలజీని సమర్థంగా వినియోగిస్తోందని తెలిపారు. ఈ యాప్ ద్వారా ప్రతి మద్యం బాటిల్‌పై ఉన్న బార్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఆ బాటిల్ తయారీ తేదీ, బ్యాచ్ నంబర్, లైసెన్స్ వివరాలు వంటి సమాచారం వెంటనే తెలుసుకోవచ్చని వివరించారు. ఇకపై రిటైల్ షాపులు కూడా బార్ కోడ్ స్కాన్ చేసిన తర్వాతే విక్రయాలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.ప్రతి బాటిల్‌కు ప్రత్యేక ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ సదుపాయం ఉండటం వల్ల ఒక షాపుకు సరఫరా చేసిన మద్యం మరొక దుకాణంలో అమ్మడం అసాధ్యం అవుతుందని అన్నారు. టెక్నాలజీ ఆధారంగా మద్యం నియంత్రణలో కొత్త దశకు ఆంధ్రప్రదేశ్ అడుగుపెడుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇలాంటి యాప్‌ల వినియోగం ద్వారా నకిలీ మద్యం కారణంగా ప్రజలకు కలిగే అనారోగ్య సమస్యలను తగ్గించడం, పారదర్శక మద్యం విక్రయ వ్యవస్థను స్థాపించడం లక్ష్యమని ఆయన తెలిపారు. అవగాహన కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు కే విజయ అసిస్టెంట్ కమిషనర్ వి వెంకటేశ్వర్లు సూపర్నెంట్ ఎఫ్ఎసి సిఐ గీతిక సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# కళాకారుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుదాం





**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబరు 25** ప్రజా కళాకారుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిద్దామని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి నాగరాజు సిపిఐ నగర కార్యదర్శి ఈ రామకృష్ణారెడ్డి లు పిలుపునిచ్చారు శనివారం నాడు స్థానిక సి ఆర్ భవన్ నందు ప్రజానాట్యమండలి జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది పాల్గొన్న ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి నాగరాజు,సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రజల కోసం పనిచేసే కళాకారుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా ఉన్నాయన్నారు ముఖ్యంగా కళాకారుల గుర్తింపు కార్డులు, పెన్షన్లు,ఇంటి స్థలాలు,బస్సుల ప్రయాణం రాయితీలు ఇవ్వాలని వృద్ధ కళాకారులకు పెన్షన్ ప్రభుత్వం 55 సంవత్సరాలు ఇస్తున్నారని దాన్ని 50 సంవత్సరాలు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు,కర్నూలు నగరంలో ప్రభుత్వమే కళాక్షేత్రం ఏర్పాటు చేయాలి అని గతంలో కర్నూల్ నగరం పాత బస్టాండ్ లో ఆడిటోరియం ఉండేది ఆడిటోరియం తీసివేసినప్పటినుంచి కర్నూలు జిల్లా కళాకారులు ప్రోగ్రాం చేసుకోవాలి అని అంటే ఎక్కడ కూడా కళాక్షేత్రం లేదు గతంలో కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఉన్నప్పుడు రాజు విహార్ పాత ఆర్టీసీ డిపో వెనుక భాగంలో భాస్కర్ రెడ్డి కళాక్షేత్రానికి శంకుస్థాపన చేయడం జరిగింది అయితే ఇప్పటివరకు నిర్మాణానికి నోచుకోకపోవడం సూచనియ మన్నారు, ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో అనేకసార్లు కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులైన ఎమ్మెల్యేలకు, ఎంపీలకు,కలెక్టర్,గారికి మున్సిపల్ కమిషనర్ గారికి ఎన్ని అర్జీలు పెట్టుకున్నప్పటికీ కూడా కళాకారులకి ఇంతవరకు కళాక్షేత్రం లేదు కావున ఈ డిమాండ్ల పైన వచ్చే నెల 12-11-25 బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో కర్నూల్ నగరంలో ఉన్న కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు శ్రీనివాసులు,నగర కార్యదర్శి శివ,నగర గౌరవ అధ్యక్షులు మాణిక్యం,నగర నాయకులు మల్లి,హుస్సేన్, కళాకారు మునెమ్మ, వరలక్ష్మి, అపర్ణ,జ్యోతిబాయ్,వివిధ కళాకారులందరూ ఈ సమావేశంలో పాల్గొన్నారు

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గ గ్రామ స్థాయి కమిటీల నియామక సమావేశం

**అక్టోబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** కమిటీల స్టేట్ ఆర్గనైజింగ్ కమిటి సభ్యులు వజ్ర భాస్కర్ రెడ్డి శనివారం దొరసానిపల్లె గ్రామంలోని శేగిరెడ్డి కళ్యాణమండపం నందు వైయస్ఆర్సీపీ ప్రొద్దుటూరు నియోజకవర్గం గ్రామ స్థాయి కమిటీల నియామక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయడం, తిరిగి వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా ఈ గ్రామ, వార్డు కమిటీల ఏర్పాటు జరుగుతోందని, ఇందులో సభ్యులైన వారికి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గుర్తింపు కార్డు అందిస్తారని, వారి వివరాలు కూడా ఆయన డాష్ బోర్డులో వుంటాయని వివరించారు. ఈ గ్రామ, వార్డు కమిటీలకు పరిశీలకులని నియమించి వారి ద్వారా క్షేత్ర స్థాయి నుంచి ప్రజా సమస్యలు తెలుసుకోవచ్చన్నారు. ఈ కమిటీలలో కేవలం వైసీపీ పట్ల నిబద్ధతతో పనిచేసే వారికి మాత్రమే స్థానం కల్పించడంతో పాటు వైసీపీ మద్దతుదారులనే ఎంచుకోవాలని సూచించారు. టిడిపి వారిని, అధికారానికి అనుగుణంగా పార్టీ మారే వారికి స్థానం లేదన్నారు. దాదాపు 14,000 మందితో ఈ కమిటీల ఏర్పాటు జరుగుతోందని తెలిపారు. త్వరలో వైసీపీ అధికారంలోకి రాగానే కార్యకర్తలు ఆశించిన గౌరవం, గుర్తింపు, ప్రాధాన్యత లభిస్తుందని వివరించారు. జగన్ మోహన్ రెడ్డి జన్మదినం రోజున ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం రచ్చబండ నిర్వహిస్తామని వివరించారు. ప్రతి ఒక్క గ్రామ, వార్డు కమిటీల సభ్యులు వైసీపీ అధికారమే పరమావధిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, కడప జిల్లా పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్ఆర్ కడప జిల్లా అధ్యక్షులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైయస్ఆర్సీపీ కార్యకర్తలు, నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు,మహిళా విభాగం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఈ నెల 27 న జిల్లా పోలీస్ కార్యాలయంలోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమం రద్దు

-జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్



**అక్టోబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఈ నెల 27 న సోమవారం జిల్లాలో అధిక వర్షపాతం కురిసే అవకాశం ఉన్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించవలసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గుర్తించి వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రమునకు ఫిర్యాదుల పరిష్కారానికి రావద్దని వారు ప్రకటనలో సూచించారు.

## దైవారాధన మాసంలో దీపారాధన చేస్తే విశేషమైన దైవిక శక్తులు.



**శిరివెళ్ల అక్టోబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్** దానదర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఏ. నాగ మల్లేశ్వరరెడ్డి. దీపం చీకటిని, అజ్ఞానాన్ని తొలగించి, దైవిక శక్తిని ఆహ్వానించి, ప్రశాంతమైన, ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించడానికి శక్తివంతమైన చిహ్నం. దేవుడికి వెలిగించే దీపారాధన అని నంద్యాల జిల్లా దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఏ. నాగమల్లేశ్వర రెడ్డి పేర్కొన్నారు. సిరివెళ్ల, ఆళ్లగడ్డ, రుద్రవరం, దొర్నిపాడు, గోస్పాడు, తదితర మండలాల పరిధిలోని పలు ఆలయాలకు దీపారాధన సామాగ్రిని ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ దీపం కాంతిని వ్యాప్తి చేయడంలో, సానుకూల శక్తిని ప్రసాదించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అజ్ఞానాన్ని పారద్రోలే శక్తి దీపానికి ఉందన్నారు భారతీయ సంప్రదాయంలో దీపానికి అపారమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక, ప్రతీకాత్మక ప్రాముఖ్యత ఉందని కాంతి, జ్ఞానం, సానుకూలతను సూచిస్తుందని దీపం చీకటి, అజ్ఞానాన్ని పారద్రోలుతుంది, విశేషమైన దైవిక శక్తిని ఇస్తుందన్నారు. శతాబ్దాలుగా దీపారాధన చేస్తూ ఉన్నాము. పురాతన నాగరికతల తొలినాళ్ల నుండి ప్రతిరోజూ ఉదయం లేదా సాయంత్రం ఇంట్లోని దేవుని గదిలో దీపం ఉంచడం అలాగే దీపం వెలిగించినప్పుడు దైవశక్తి లేదా పాజిటివ్ ఎనర్జీ ఉంటుందని ఉదయాన్నే పూజ చేసేటప్పుడు దీపం వెలిగించడం వల్ల భగవంతుని అనుగ్రహం లభిస్తుందని ఏ. నాగమల్లేశ్వర రెడ్డి తెలియజేశారు. ఆధ్యాత్మికత మరియు మోక్షం వైపు తీసుకువెళుతుందని పవిత్ర వాతావరణాన్ని ప్రకాశింపజేసే శక్తి దీపారాధనకు ఉందని అన్నారు.దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కార్తీక మాస దీపారాధన సామాగ్రిని ఆలయాలకు ఉచితంగా అందించడం గొప్ప పుణ్యకార్యంగా భావించి అందజేస్తున్నట్లు నాగమల్లేశ్వర రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ మండల సభ్యులు సుబ్బరాయుడు, శ్రీను శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27 న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమం రద్దు

- జిల్లా రెవెన్యూ అధికారి

**అక్టోబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఈ నెల 27 వ తేదీ సోమవారం జిల్లా వ్యాప్తంగా అధిక వర్షపాతం కురిసే అవకాశం ఉన్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కలెక్టరు గారి కార్యాలయం లో నిర్వహించవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమంను రద్దు చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర్ నాయుడు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గుర్తించి వ్యయ ప్రయాసాలకు ఓర్చి జిల్లా కేంద్రం నకు సమస్యల పరిష్కారానికి రావద్దని వారు ప్రకటన లో తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం. ఏపీ. జివోవి.ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డి ఆర్ ఓ విజ్ఞప్తి చేశారు.

## నకిలీ మద్యం గురించి మాట్లాడే నైతికత వైసీపీకి లేదు

-ప్రొద్దుటూరు ఎమ్మెల్యే




**అక్టోబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి శనివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కల్తీ మద్యం ఘటన నేపథ్యంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఈ క్యూ ఆర్ కోడ్ సిస్టం తెచ్చిందని, దీని ద్వారా నకిలీ మద్యాన్ని అరికట్టవచ్చని, నకిలీ మద్యం తేలితే అధికారులకు సమాచారం ఇవ్వాలని వివరించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ గత ప్రభుత్వంలో జే బ్రాండ్స్ ద్వారా ఎంతోమంది మరణించినా లెక్క చేయలేదని, ప్రస్తుతం వారి మనుష్యులు ఈ పని చేస్తున్న ప్రభుత్వానికి ఆపాదించడం సరికాదని హితవు పలికారు. నకిలీ మద్యం గురించి మాట్లాడే నైతికత వైసీపీ వారికి లేదన్నారు. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఈ నకిలీ మద్యం బాటిల్స్ చూపి, అవగాహన ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, టౌన్ బ్యాంకు ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు ఈ.వి. సుధాకర్ రెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ వేగవంతం చేయాలి ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే

-ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే



**అక్టోబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని కూడా ప్రొద్దుటూరు వైసీపీ శ్రేణులు గత కార్యక్రమాలలా విజయవంతం చేయాలని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం దొరసాని పల్లె లోని శేగిరెడ్డి కాటిరెడ్డి కళ్యాణ మండపంలో ఈ విషయంలో ఆయన ఎంపీ అవినాష్ రెడ్డితో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేస్తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అక్టోబర్ 28న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబోతున్న ప్రజా ఉద్యమంలో వైసీపీ శ్రేణులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అధినేత తెలిపే ప్రతి కార్యక్రమం ప్రొద్దుటూరు నియోజకవర్గంలో విజయవంతం చేసిన తరహాలోనే ఈ కార్యక్రమం కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద మృతులకి సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో క్యాండిల్ తో అశ్రునివాళి







**ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలి బాధ్యులపై కఠిన చర్యలు.... మృతుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లించాలి.**

**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 25** కర్నూలు సమీపంలో చిన్నటేకూరు దగ్గర జరిగిన బస్సు ప్రమాద సంఘటన మృతి చెందిన వారికి సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం క్యాండిల్ వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి సిపిఐ కర్నూల్ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, ఎన్.లెనిన్ బాబు, మాట్లాడుతూ హైదరాబాదు నుండి బెంగళూరుకు పోతున్న కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కర్నూలు సమీపంలో చిన్నటేకూరు దగ్గర తెల్లవారుజామున 3 గంటల సమయంలో జరిగిన ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 19 మంది మరియు బస్సు ఢీ కొట్టిన మోటార్ సైకిల్ పై వెళుతున్న ఒక వ్యక్తి (మొత్తం 20 మంది) మరణించడం చాల బాధాకరమని సిపిఐ తరపున తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు మృతులకు క్యాండిల్స్ తో నివాళు లర్పిస్తున్నామని ఈ సంఘటన కు డ్రైవర్ నిర్లక్ష్యంతో పాటు రవాణా అధికారుల నిర్లక్ష్యము స్పష్టంగా కనపడుతున్నదని కావేరి ట్రావెల్స్ యాజమాన్యం నిబంధనలను ఉల్లంఘించారని బస్సు రిజిస్ట్రేషన్ ఒరిస్సా రాష్ట్రంలో చేసి తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలలో బస్సు తిప్పుతున్నారని,బస్సులో స్లీపర్ ఏర్పాటు కు పర్మిషన్ లేకపోయినా ఏర్పాటు చేశారని రవాణా అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయకుండా నిర్లక్ష్యం వహించడంతో ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా మారిందని పూర్తిస్థాయిలో విచారణ చేసి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 1 కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,దెబ్బలు తగిలిన వారికి 5 లక్షలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రమాదంలో మరణించిన వారి మృతికి ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సి మహేష్, నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్,చంద్రశేఖర్,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు,బిసన్న,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న నగర కార్యదర్శి అశోక్, ఏపీ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి శ్రావణి, నగర కార్యదర్శి వి భారతి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు,సిపిఐ నగర నాయకులు ఈశ్వర్, కృష్ణారెడ్డి, ధనలక్ష్మి,రేణుక,జయమ్మ, ప్రసాదు రాముడు తదితరులు పాల్గొన్నారు

# మొంథా తుఫాన్ నేపథ్యంలో కడప జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆదిత్య సింగ్ పాత్రికేయుల సమావేశం

**అక్టోబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** అక్టోబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధిమొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ ప్రాజెక్టులు, జలాశయాలు, నదీ పరివాహక ప్రాంతాలు, చెరువులు, కాలువలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ అదితి సింగ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో పరిస్థితులపై జిల్లా ఇంఛార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా స్థాయి, క్షేత్ర స్థాయి అధికారులతో శనివారం టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారీగా చెరువు కట్టలు, కాలువ గట్ల పరిరక్షణపై దృష్టి పెట్టాలని, వాగులు, వంకలు, కుంటల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో చిన్నపిల్లలు, యువకులు అత్యుత్సాహంగా కాలువలు, కుంటలు, చెరువులకు ఈతకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర సహాయ సమాచార నిమిత్తం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్‌తో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562 - 246344 ఆర్డీవో కార్యాలయం, కడప : 08562 - 295990 ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు : 9502836762 ఆర్డీవో కార్యాలయం, బద్వేలు : 6301432849 ఆర్డీవో కార్యాలయం, పులివెందుల : 8919134718 భారీ వర్షాలకు సంబంధించి ఏదైనా సమాచారాన్ని ఆయా రెవెన్యూ డివిజన్ల కంట్రోల్ రూమ్ నెంబర్లకు కాల్ చేసి తెలుసుకోవచ్చని, ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబర్లతో పాటు ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయాలకు ఫోన్ ద్వారా తెలియజేయాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గారు సూచించారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల ధాటికి జిల్లాలోని కుందూ, పెన్నా పరివాహక ప్రాంతాలతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయన్నారు. అందుకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని ప్రాథమిక అంచనా వేస్తున్నారన్నారు. తుఫాను ఇంకా కొనసాగుతుండడంతో జిల్లాలో ఎక్కడా పాడి సంరక్షణకు, పశు నష్టం జరగకుండా పశుసంవర్ధక సహాయకులు బాధ్యత వహించాలని పశు సంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. వైద్య, ఆరోగ్య శాఖకు



సంబంధించి జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రులు, పీహెచ్‌సీలలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి అత్యవసర సేవలు అందించాలన్నారు. విపత్తు సమయంలో ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది మరింత బాధ్యతతో వారి విధులను నిర్వర్తించాలన్నారు.ముందస్తు జాగ్రత్తగా తాత్కాలిక షెల్టర్లను సిద్ధం చేయాలని మండల తహశీల్దార్లను ఆదేశించారు.

# లంగుపర్తి. ఎగువపాడు గ్రామాల రహదారిలో విరిగిపడిన కొండ చర్యలు.

**అనంతగిరి మండలం. అక్టోబర్ 25. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలువలనగిరిజన గ్రామాల రహదారులు కొట్టుకు పోతున్నాయి ఎక్కడికి అక్కడ వర్షవప్రభావానికి రహదారులు కొట్టుకుపోవడంతో ఆయా గ్రామాల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అల్లూరి సీతారామరాజు. అనంతగిరి మండలం లంగుపర్తి గ్రామపంచాయతీ పరిధి ఎగువపాడు. ఎగుపట్టే దిగువ పట్టే. దింసలవలస.కుంభర్తి గ్రామాల రహదారిలో శనివారం నాడు కొండ చర్యలు విరిగిపడ్డాయని గ్రామస్తులు తెలిపారు. అంతేకాకుండా సంవత్సర క్రితం పై గ్రామాలకు తార్ రోడ్డు నిర్మాణం చేపట్టిన ఉపయోగం లేదని రోడ్డుకు ఇరువైపుల కలవర్టుల నిర్మాణాలు చేయకపోవడంతో వర్షం నీరు ప్రభావానికి రహదారి కొట్టుకుపోయిందని తెలిపారు. స్థానిక ప్రజల ద్వారా సమాచారం తెలుసుకున్న జై భారత్ నేషనల్ పార్టీ అరకు పార్లమెంటరీ అధ్యక్షుడు చంటి. స్థానిక సర్పంచ్ సంఘటన స్థలానికి చేరుకొని రహదారికి ఇరువైపులపడ్డ బండరాలను చెట్లను మట్టిని స్థానిక ప్రజలతో కలిసి తాత్కాలుకంగా తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు జై భారత్ పార్టీ అధ్యక్షుడు చంటి మాట్లాడుతూ కొండ చర్యలు విరిగిపడడంతో రహదారి పూర్తిగా దెబ్బ తినడం వల్లరాకపోకలకు తీవ్రమైన



ఇబ్బంది ఉంటుందని అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# శెట్టివీడు కుర్రాళ్లు గ్రాండ్ సక్సెస్ గా లాంచ్ చేసిన అర్జున్ రాయ్ ట్రైలర్...........

**చాగలమర్రి , అక్టోబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి పట్టణములో శ్రీ వాసవి జూనియర్ కళాశాలలో విద్యార్థుల ముందు లాంచ్ చేసి ప్రదర్శించిన అర్జున్ రాయ్ షార్ట్ ఫిలిం ట్రైలర్.ఈ షార్ట్ ఫిలిం చిత్రానికి డైరెక్టర్ కె. మదార్ వలి , అసిస్టెంట్ డైరెక్టర్ గా షరీఫ్ , ఈ చిత్రానికి అనిల్ ముఖ్యపాత్ర పోషిస్తుండగా విలన్ గా ఖలంధర్ వ్యవహరిస్తున్నారు.అదే విధంగా నాసిర్ పఠాన్ మాట్లాడుతూ శెట్టివీడు కుర్రాళ్లు తీసిన షార్ట్ ఫిలిం ప్రతి ఒక్కరం లైక్ చేసి , షేర్ చేసి , వాళ్ళ ఛానల్ ను సబ్స్క్రయిబ్ చేసుకుందాము అని తెలిపారు.అర్జున్ రాయ్ చిత్రం తీసేటప్పుడు చాలా కష్టపడ్డారు అని తెలిపారు.అంతే కాకుండా హైద్రాబాద్ లో ఉండే డైరెక్టర్ మన ఊర్లల్లో కూడా ఉన్నారు....అక్కడ ఉండే హీరోలు మన ఊర్లల్లో ఉన్నారు అని బల్లగుద్ది చెప్పారు. ఇండస్ట్రీ ఎవడబ్బ సొత్తు కాదు అని ఈ షార్ట్ ఫిలిం ద్వారా నిరూపిస్తామని హామీ ఇచ్చారు.త్వరలో ఈ షార్ట్ ఫిలిం రిలీజ్ చేస్తామని తెలిపారు.అదే విధంగా ఎస్ కె జిలాని మాట్లాడుతూ ఈ స్థాయి నుంచి పెద్ద స్క్రీన్ స్థాయి వరకు వెళ్లాలని మీరందరూ సపోర్ట్ చేయాలని కోరారు.సీరియల్ నటుడు వల్లంకొండు సాయి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇలాగే తమదైన శైలిలో తమ తమ ప్రతిభలను కనబర్చి ఉన్నత స్థాయికి ఎదగాలని అర్జున్ రాయ్ టీం ను అభినందించారు.అర్జున్ రాయ్ యూనిట్ సభ్యులను కళాశాల యాజమాన్యం అభినందించారు.ఈ చిత్రంలో నటి నటులు నాసిర్ పఠాన్ , కె.యం.డి వలి , షరీఫ్ , అనిల్ , నజీర్ ,




ఖలంధర్ , ఖలీల్ , కరిముల్ల , ఆసిఫ్ , కిరణ్ , సుబ్బయ్య , జిలానీ , మహబూబ్ బాషా , దర్శన్ వల్లంకొండు,తదితరులు పాల్గొన్నారు.

## చేనేత పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన జోగాడ ఉమామహేశ్వరరావు.



**పోడూరు, అక్టోబర్ 25,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే వెంకట్ ).** రాహుల్ సామాజిక సేవా సంస్థ 19 వ వార్షికోత్సవం సందర్భంగా పాలకొల్లు నియోజకవర్గం పోడూరు మండలం రావి పాడు గ్రామంలో గల పేదలైన 52 మంది చేనేత మహిళలకు శనివారం రాహుల్ సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు చీరలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి 7 వ వార్డు బోర్డు మెంబర్ మరియు వైసిపి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు, గ్రామ పెద్దలు, సొసైటీ మాజీ అధ్యక్షులు వాసా జయ చంద్రశేఖర్, గ్రామ వైసిపి అధ్యక్షులు వడ్డే సంజీవ్ కుమార్ ,శిద్దాని మెక్ష గణపతి , వీరా వీరకోటయ్య ,వాసా మల్లేశ్వరరావు ,వాసా నాగేశ్వరరావు ,వాసా వీరభద్రరావు ,జల్లి మురళీ కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్సై ఆర్ వి కొండారెడ్డి**



**అక్టోబర్ 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** పోరుమామిళ్ల మండల ప్రజల అందరికీ నమస్కారం.పోరుమామిళ్ల, మండల పరిధిలోని ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి చేయడం ఏమనగా! గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పాత ఇళ్ళు, మట్టి మిద్దెలు కూలడానికి/పడిపోవడానికి అవకాశమున్నందున మరియు అందువల్ల ఏమైనా జరగడానికి అవకాశం ఉన్నందున అలాంటి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు దయచేసి అక్కడ ఖాళీ చేసి మీకు దగ్గరలోని సురక్షితమైన ప్రదేశంలో/ఇళ్లలో ఉండాలని విజ్ఞప్తి. అలాగే ఇళ్ల దగ్గర కానీ, పొలాల దగ్గర కానీ తడి చేతులతో లేక తడి బట్టలతో కరెంటు ఆన్, ఆఫ్ చేయడం ప్రమాదకరం. అలాగే ఎక్కడైనా వంకలు, వాగులు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని విజ్ఞప్తి. ఏమైనా పోలీసు సహాయార్థం ఈ నెంబర్ కు ఫోన్ చేయాలి.9121100631 ఎస్ ఐ, ఆర్ వి కొండా రెడ్డి, పోరుమామిళ్ళ.

## ఘనంగా సూర్యలంక బీచ్‌లో పర్యాటక సౌకర్యాల వేలం



**బాపట్ల అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా అడవి గ్రామపంచాయతీ పరిధిలోని సూర్యలంక బీచ్‌లో పర్యాటకుల కోసం క్లాక్ రూమ్ గది, గొడుగు బల్లల వేలం విజయవంతంగా ముగిసింది. ఈ వేలం 25-10-2025 నుంచి 25-01-2026 వరకు జరుగనుంది.క్లాక్ రూమ్ కోసం రూ.1,09,000కి పర్రెకోటయ్య, బల్లల పాట కోసం రూ.5,05,00కి జంగం దాసు హెచ్చుపాటదారులుగా ఎంపికయ్యారు. మొత్తం 25 మంది స్థానికులు, వ్యాపారులు వేలంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డివై . ఎంపీడీఓ జి. రామకృష్ణ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ, వేలం ద్వారా పర్యాటకుల భద్రత, సౌకర్యాలు సమర్థవంతంగా అందించబడతాయని తెలిపారు.

## సౌత్ జోన్ కబాడీ పోటీలకు ఎంపికైన సురేఖ

**సురేఖను అభినందించిన ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ లక్ష్మయ్య, అధ్యాపకులు**

**గుంతకల్లు అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):** ఎస్.కె యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ జెట్ కబడ్డీ టోర్నమెంట్ ఉమెన్, గవర్నమెంట్ కాలేజ్ అటానమస్ అనంతపురం లో పి సురేఖ రెండవ సంవత్సరం బికాం కంప్యూటర్స్ ఉమెన్ కబడ్డి విభాగంలో యూనివర్సిటీ స్థాయిలో మంచి ప్రదర్శన చూపించి సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు ఎంపిక అయ్యింది. ఈ నెల 29- 10- 2025 నుండి 02-11-2025 వినాయక మిషన్ రీసెర్చ్ ఫౌండేషన్, చెన్నై క్యాంపస్ లో , తమిళనాడు రాష్ట్రంలో సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు పాల్గొంటుంది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య, ఎన్ ఎస్ ఎస్ అధికారి ఎన్.నారాయణ, ఫిజికల్ డైరెక్టర్ జి.సురేష్,ఎం పుల్లయ్య జెకెసి మెంటల్ మరియు అధ్యాపకులు విద్యార్థుని పి సురేఖ ను అభినందించారు.



# ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా నాయకుడే మన కాకర్ల సురేష్..





ప్రజల సమస్యలకు వెంటనే స్పందించే సేవా తపన గల నాయకుడు – ఎమ్మెల్యే కాకర్ల..!
ప్రజల కోసం, కార్యకర్తల కోసం నిరంతర కృషి
ప్రజానాయకత్వానికి ప్రతీక అంటున్న కాకర్ల..!

**వింజమూరు అక్టోబర్ 25(ప్రజా జ్యోతి న్యూస్)** తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను ఎంతో ఓపికగా విని పరిష్కార మార్గాలు సూచించడం ద్వారా ప్రజా నాయకుడిగా ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు గుర్తింపు పొందుతున్నారు. ప్రజల సమస్యలు చిన్నవైనా, పెద్దవైనా సమానంగా తీసుకొని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం ఆయన ప్రజాసేవా తపనకు నిదర్శనం.ప్రతి ఒక్కరినీ స్నేహపూర్వకంగా, గౌరవపూర్వకంగా పలకరిస్తూ, ప్రజల మనసుల్లో విశ్వాసాన్ని కలిగించడం ద్వారా నిజమైన ప్రజా నాయకుడిగా ఆయన స్థిరమైన స్థానాన్ని సంపాదించారు. పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించి, వారికి అవసరమైన సహాయం అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటారు.అలాగే పార్టీ విధానాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా చేరేలా కృషి చేస్తూ, ప్రజలతో నిత్యం సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఈ విధంగా సేవా తత్వంతో, ప్రజల పట్ల నిబద్ధతతో పనిచేస్తూ ఆయన తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో ఉన్న నిజమైన ప్రజా నాయకుడిగా నిలుస్తున్నారు.

# చామదల గ్రామంలో దంపూరి మల్లి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్.





వరద బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్..
కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ.50,000 ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కాకర్ల.

**జలదంకి అక్టోబర్ 25(ప్రజా జ్యోతి న్యూస్)** ఇటీవల జలదంకి మండలంలోని చామదల పంచాయతీ పరిధిలో ఉబ్బల వాగులో భారీ వరదల కారణంగా ఆకస్మికంగా ఉప్పొంగి భారీ నీటి ప్రవాహం కారణంగా దురదృష్టవశాత్తు చామదల గ్రామానికి చెందిన దంపూరి మల్లి మరణించిన ఘటన అందరినీ కలచివేసింది. ఈ సంఘటనపై హృదయపూర్వక సానుభూతి వ్యక్తం చేస్తూ ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు బాధిత కుటుంబాన్ని ప్రత్యక్షంగా పరామర్శించి, ధైర్యం చెప్పి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మృతి చెందిన దంపూరి మల్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి బాధను పంచుకున్న ఎమ్మెల్యే సురేష్ గారు, ఆ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ. 50,000 లను అందజేశారు. బాధితులకు ఇది కష్టకాలంలో కొంత ఊరటనిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, "ఈ విషాదకర సమయంలో మల్లి కుటుంబానికి అండగా నిలవడం మన అందరి బాధ్యత అని ప్రభుత్వం నుండి వీరికి తగిన నష్టపరిహారం అందేలా నేను వ్యక్తిగతంగా కృషి చేస్తానని,భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా చామదల గ్రామ ప్రజలు కూడా ఈ కుటుంబానికి సహాయ సహకారలను అందించి అండగా నిలవాలని తెలిపారు.

# కర్నూలు చిన్న టేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదం పై పోలీసుల దర్యాప్తు



**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 25** కర్నూలు జిల్లాలో (24.05.2025) శుక్రవారం జరిగిన బస్సు ప్రమాద ఘటన దర్యాప్తులో భాగంగా బైక్ నడుపుతూ చనిపోయినటువంటి శివశంకర్ తో పాటు ఉన్న వెనుకాల కూర్చున్న వ్యక్తి ఎర్రి స్వామిఏ నాని గా గుర్తించాము. అతన్ని మేము పలుకోణాల్లో విచారించాము.ఎర్రిస్వామి మరియు బైక్ నడుపుతున్న శివశంకర్ ఇద్దరు కలిసి లక్ష్మీపురం గ్రామం నుండి అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 2 గంటలకు బయలు దేరారు.ఎర్రిస్వామి ని వదలడానికి తుగ్గలికి బయలు దేరాడు.ఎర్రిస్వామిని వదలడానికి వెళ్ళిన పల్సర్ బైక్ మార్గం మధ్యంలో కియా షోరూం దగ్గర గల హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద సుమారు అర్ధరాత్రి దాటిన తర్వాత 2.24 గంటలకు రూ.300 పెట్రోల్ పట్టించుకుని బయలు దేరాడు. బయలు దేరిన కొద్ది సేపటికి చిన్నటేకూరు సమీపంలో శివశంకర్ బైక్ నడుపుతూ స్కిడ్ అయి రోడ్డు కు కుడి ప్రక్కన ఉన్న డివైడర్ ను ఢీ కొట్టాడు బైక్ నడుపుతున్న శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు.వెనుకాల ఉన్న ఎర్రిస్వామి ఏ నాని చిన్న గాయాలతో బయట పడ్డాడు. ప్రమాద ఘటన స్థలం దగ్గర రోడ్డు మధ్యలో నుండి శివశంకర్ ను ఎర్రిస్వామి బయటికి లాగి శ్వాస చూడగా చనిపోయాడని అతను నిర్ధారించుకునే లోపే రోడ్డు పై పడి ఉన్న బైక్ ను తీద్దామనుకునే సమయంలో అంతలోనే బైక్ ను బస్సు వచ్చి ఢీ కొట్టి కొద్ది దూరం ఈడ్చుకెళ్ళింది.బస్సు క్రింద మంటలు రావడంతో అక్కడి నుండి ఎర్రిస్వామి ఏ నాని బయపడి తన స్వంత ఊరైనా తుగ్గలికి బయలు దేరి వెళ్ళిపోయాడు.ఈ ప్రమాద విషయం పై ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు తదుపరి విచారణ దర్యాప్తును కొనసాగిస్తున్నామని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు వెల్లడించారు.

# తుగ్గలి లోని మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి నివాస గృహంలో వైసిపి ప్రజా ఉద్యమం పోస్టర్లు విడుదల



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలి లోని మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి నివాస గృహంలో శనివారం మండల వైఎస్ఆర్సిపి నాయకులు వైయస్సార్సీపి ప్రజా ఉద్యమం పోస్టర్లు విడుదల చేశారు. ఈనెల 28న పత్తికొండ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీలో మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొ నాలని వైఎస్ఆర్సిపి రైతు విభాగపు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుగ్గలి శ్రీనివాసరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు ఎర్రగుడి రామచంద్రారెడ్డి, రాతన మోహన్ రెడ్డి, తుగ్గలి మోహన్ రెడ్డి, టీఎండి హుసేని, ఎంపీపీ సలహాదారుడు హనుమంతు, కో ఆప్షన్ సభ్యులు చాంద్ బాషా లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం' నిర్వహిస్తుందన్నారు. వైసీపీ పార్టీ నాయకులతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఈ ప్రజా ఉద్యమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు కార్య కర్తలు, అభిమానులు అనుబంధ విభగాల, అధ్యక్షులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొనాలని తెలిపారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు నిర్మాణం చేపట్టి5 అందుబాటులోకి తెచ్చారని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. మరో రెండు కళాశాలలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కళాశాలలు ఉంచాలన్న డిమాండ్తో వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా ఉద్యమం చేస్తున్నాం అని తెలియజేశారు .రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ ఓ యజ్ఞంలా కొనసాగుతుందని, ఇంకా ఉధృతం చేయడంలో భాగంగా అక్టోబర్ 28వ తేదీన ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజు వైసిపి నాయకులు గిరి గేట్ల విష్ణువర్ధన్ రెడ్డి, రామలింగయ్య పల్లె వడ్డే వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు

## వ్యాసరచన పోటీలలో ప్రథమ స్థానం సాధించిన ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు.



**శిరివెళ్ల అక్టోబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు సిరివెళ్ల ఏపీ మోడల్ స్కూల్ లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి నాగార్జున రెడ్డి తెలిపారు. నవంబర్ 26వ తేదీ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్నటువంటి మండల స్థాయి వ్యాసరచన వకృత్వ మరియు క్విజ్ పోటీలను స్థానిక ఆదర్శ పాఠశాలలో నిర్వహించినట్లు ఎంఈఓ పేర్కొన్నారు. మండల పరిధిలోని 9 ఉన్నత పాఠశాలల నుండి 27 మంది విద్యార్థులు పాల్గొనగా. సిరివెళ్ల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి ఎన్ సత్య ప్రకాష్ మొదటి స్థానం సాధించినట్లు తెలియజేశారు. ద్వితీయ స్థానంలో ఎస్ సోనియా (కేజీబీవీ. శిరివెళ్ల)మరియు తృతీయ స్థానం సీ సేతు మహికుమాఈ శిరివెళ్ల) కైవసం చేసుకున్నారు. వారు తాలూకా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారని అన్నారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇషత్,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మరియు సిఆర్ఎంటిలు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

తహశీల్దార్ ఎస్.రవి



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల వ్యాప్తంగా ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మండల రెవెన్యూ అధికారి ఎస్.రవి సూచించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ 4 రోజుల పాటు భారీ వర్షాల నేపథ్యంలో రోడ్డు మార్గం, వాగుల దగ్గర ప్రమాదం పొంచి ఉంటుందనే విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు .పాతబడిన ఇళ్లలో ఎవరైనా ఉన్నట్లయితే వేరొకచోట నివాసముండాలన్నారు.

## గండి పడిన తెలుగు గంగా కాలువ



**చాగలమర్రి అక్టోబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్** చాగలమర్రి మండలం డి వనిపెంట గ్రామ సమీపంలో తెలుగు గంగ కాలువ శనివారం సాయంత్రం 84 కిలో మీటర్ వద్ద అధిక వర్షాలతో గండి పడడం జరిగింది. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మండలంలోని కార్యకర్తలు అందరూ ముందుకు వచ్చి గండి పడిన తెలుగు గంగ కాలువను పుడ్చాలని తెలియజేయడం జరిగింది. చాగలమర్రి ఎస్సై సురేష్ గండి పడిన తెలుగు గంగ కాలువను పరిశీలించి గ్రామస్తులకు తగు సూచనలు సలహాలు అందించారు. విషయం తెలుసుకున్న తెలుగు కాలువ అధికారులు ఇతర ప్రభుత్వ అధికారులు గండిపడిన కాలువను పరిశీలించడం జరిగింది.

## ఆకస్మిక సచివాలయం తనిఖీ చేసిన

:ఎంపీడీవో పుల్లయ్య



**నందవరం అక్టోబర్ 25(ప్రజా జ్యోతి ):** మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పుల్లయ్య సోమలగూడూర్ మరియు నాగులదిన్నె సచివాలయములను తనిఖీ చేశారు. అటెండెన్స్, మూమెంట్ రిజిస్టర్లను పరిశీలించి సమయపాలన పాటిస్తూ,సర్వేలను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. అలాగే సోమలగూడూరు సచివాలయంలో అంగన్వాడి 4 వ సెంటర్ ను సందర్శించి గర్భిణులు బాలింతలకు అందజేసే స్టాక్ ను మరియు వాటి రిజిస్టర్ లను పరిశీలించారు. ప్రతిరోజు రిజిస్టర్లో నమోదైన పిల్లలు తప్పనిసరిగా సెంటర్ కు వచ్చేలా చూడాలని తెలపడం జరిగింది. ప్రతిరోజు డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ జరిగేలా మరియు పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## బాపట్లలో పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో మారథాన్ రన్



**బాపట్ల అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బాపట్లలో 5 కిమీ మారథాన్ రన్‌ను జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ శనివారం ప్రారంభించి స్వయంగా పాల్గొన్నారు. ఈ రన్‌లో విద్యార్థులు, యువత, పోలీస్ సిబ్బంది సహా సుమారు 200 మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు ప్రజాసేవకు స్ఫూర్తిగా నిలవాలని, ప్రతి ఒక్కరూ సేవా భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విజేతలకు అక్టోబర్ 31న బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి. విజయసారధి, బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ మారథాన్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి నినాదాలతో బాపట్ల వీధులు మార్మోగించారని అధికారులు తెలిపారు. విజేతలలో అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులు డి. మనోహర్, బసల్ బోబాన్, పి. వినయ్‌కుమార్ మొదటి మూడు స్థానాలు సాధించారు. మహిళా కేటగిరీలో డి. దీపిక, జి. భార్గవి, షేక్. ఫిరోజా కౌశర్బీలు విజేతలుగా నిలిచారు. పోలీస్ సిబ్బందిలో పి. నాగ బ్రహ్మారెడ్డి, జి. కృష్ణ, సిహెచ్. దుర్గాప్రసాద్ విజేతలుగా నిలిచారు.అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. యువత దేశభక్తితో, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు..

# హసనాపురం పెద్ద చెరువుకు వెలిగల్లు నీరు మళ్లించి మాట నిలబెట్టుకున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రామాపురం అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)** రామాపురం మండలం హసనాపురం పంచాయతీ లోని పెద్ద చెరువుకు వెల్లుగల్లు ప్రాజెక్టు నీరు మళ్లించాలని అధికారులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఆదేశాలు ఇవ్వడంతో గత మూడు రోజుల నుంచి కాలువల ద్వారా హసనాపురం పెద్ద చెరువుకు నీరు మళ్లించడంతో మూడు రోజులుగా కాలవ నుంచి నీరుపారి శుక్రవారం పప్పి రెడ్డి హరినాద్ రెడ్డి ఆధ్వర్యంలో హసనాపురం చెరువులోకి నీరు చేరడం తో ఆయకట్టు దారులు గ్రామస్తులు,ఆనందం వెలుగులు నీరుకు జల హారతి ఇచ్చారు. ఎన్నికల సమయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనను ఎమ్మెల్యేగా గెలిపించిన వెంటనే హసనాపురం పెద్ద చెరువుకు వెలిగల్లు ప్రాజెక్టు నీరు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది . ఇచ్చిన హామీలో భాగంగా శుక్రవారం వెలిగల్లు నీళ్లు చెరువుకు చేరడంతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మాట నిలబెట్టుకున్నారని హసనాపురం, రామాపురం మండల వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.వెలిగల్లు నీరు గతంలో ఎప్పుడూ కూడా వైసీపీ వారి సొంత చెరువులకు మాత్రమే వదులుకునేవారు.వేరే చెరువులకు వదిలిన దాఖలా వైసిపి వాళ్లకు లేదు ఆ నీళ్లు చూసి ఓర్వలేక అది మనమే వదులుతున్నామని కొంతమంది దృశ్రప్రచారం చేసుకుంటున్నారు కానీ ప్రజలు వాటిని నమ్మపరిస్తులోలేరు హసనాపురం గ్రామ ప్రజలు ఆనందంతో గౌరవనీయులైన మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి పాలాఅభిషకం చేసి కృతజ్ఞతలు తెలుపుతున్నారు ఈ సమావేశంలో హసనాపురం చెరువు ప్రెసిడెంట్ నరసింహారెడ్డి వైస్ ప్రెసిడెంట్ బుడనేసాబ్ నాయకులు పప్పిరెడ్డి హరినాధ రెడ్డి,అల్లాబకాష్,పరమేశ్వర్ రెడ్డి, నిజాం ,నయాబ్, రామాంజులురెడ్డి, గంగాధరరెడ్డి, వెంకటరామిరెడ్డి,బసిరెడ్డి, సుబ్బారెడ్డి, వీర, చిన్నారామయ,చౌడయా,గ్రామ ప్రజలు



తదితరులు ఈ కార్యక్రమానికి పాల్గొని చెరువులో హారతి పట్టి కృతజ్ఞతలు తెలుపుకున్నారు

## చెర్లోపల్లెలో నీటి తీవ్ర కొరత ప్రజలకు ఇబ్బందులు...

**చింతకొమ్మదిన్నె అక్టోబర్ 25(ప్రజాజ్యోతి)** చింతకొమ్మదిన్నె మండలం చెర్లోపల్లె గ్రామంలో గత మూడు రోజులుగా త్రాగునీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామస్థుల సమాచారం ప్రకారం, గ్రామానికి నీరందించే పైపులు పగిలిపోవడం వల్ల ఈ సమస్య తలెత్తినట్లు తెలిసింది. పైపులు మరమ్మత్తు పనులు పూర్తి చేస్తేనే నీటి సరఫరా పునరుద్ధరణ సాధ్యమని ప్లంబర్లు తెలిపారు.మూడు రోజులుగా నీరు అందక ప్రజలు త్రాగునీటిని, దైనందిన అవసరాల కోసం ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేయాల్సి వస్తోందని గ్రామస్థులు వాపోతున్నారు. వర్షాకాలంలో విద్యుత్ కోతలు, ఇప్పుడు నీటి లేమితో రెండింతల కష్టాలు పడుతున్నామని వారు పేర్కొన్నారు.“మా సమస్యలను పట్టించుకునే అధికారులు లేరని బాధతో చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పగిలిన పైపులను మరమ్మత్తు చేసి, నీటి సరఫరా తక్షణమే పునరుద్ధరించాలని” ప్రజలు కోరుతున్నారు.

## మాదిగ దళ పోరాట సమితి ఆధ్వర్యంలో మాదిగల మేలుకొల్పు సమావేశం

**పుంగనూరు విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారికి మరియు గౌరవ అధ్యక్షులు ఆకుల గజేంద్ర గారికి ఘన స్వాగతం పలికిన మాదిగలు..**

**మాదిగ దళ పోరాట సమితి ఉమ్మడి చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న గౌరవ అధ్యక్షులు ఆకుల గజేంద్ర**

**గ్రామస్థాయి నుండి మాదిగల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా పనిచేయాలని దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్**




**పుంగనూరు అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి చిత్తూరు జిల్లా పుంగనూరు పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి బంగ్లాలో ఉమ్మడి చిత్తూరు జిల్లా మాదిగ దళ పోరాట సమితి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారికి మరియు గౌరవ అధ్యక్షులు ఆకుల గజేంద్ర గారికి మాదిగ దళ పోరాట సమితి నాయకులు, పుంగనూరు నియోజకవర్గంలోని మాదిగలు పెద్ద ఎత్తున పాల్గొని ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారు మాట్లాడుతూ.... జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగలకు మాదిగ దళ పోరాట సమితి నాయకులు అండగా ఉంటూ గ్రామ స్థాయి నుండి మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని ఆ సమస్యలను పరిష్కరించే దిశగా మనం అందరం కలిసికట్టుగా పనిచేయాలని ఎక్కడ మాదిగలకు అన్యాయం జరిగినా వారి వెన్నంటే ఉంటూ వారికి మాదిగ దళ పోరాట సమితి నాయకులు అండగా ఉంటారని భరోసా కల్పించాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగలకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెను వెంటనే స్పందించి వారికి న్యాయం జరిగే విధంగా పోరాడాలని మాదిగ దళ పోరాట సమితి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. మీకు ఏ సమస్య ఉన్న నేను మీకు అండగా ఉంటానని ఎక్కడ కూడా మాదిగలకు అన్యాయం జరగకూడదని మాదిగలకు అన్యాయం జరిగితే వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని మాదిగల అంటరానితనాని పూర్తిగా నిర్మూలిస్తామని,ప్రధానంగా మాదిగలకు ఉన్న ప్రధాన సమస్యలైన భూమి, స్మశాన సమస్యలను పరిష్కరించే దిశగా %వీూణూ% ఆధ్వర్యంలో పనిచేస్తామని మన జాతి బిడ్డల అభివృద్ధి కోసం మనమందరం కలిసి పాటుపడుతూ ముందుకు వెళ్లాలని మన జాతి బిడ్డల అభివృద్ధి మన మాదిగ దళ పోరాట సమితి ముఖ్య ఉద్దేశమని అన్నారు. అనంతరం గౌరవాధ్యక్షులు ఆకుల గజేంద్ర గారు మాట్లాడుతూ... మాదిగలకు ఎక్కడ అన్యాయం జరిగినా వారికి అండగా ఉంటూ వారికి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని మాదిగ దళ పోరాట సమితి ఆధ్వర్యంలో మాదిగలను అన్ని విధాల ఆదుకుంటామని మాదిగల అభివృద్దే ప్రధాన లక్ష్యంగా ఆధ్వర్యంలో పనిచేస్తామని అన్నారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారిని మరియు గౌరవ అధ్యక్షులు ఆకుల రాజేంద్ర గారిని నాయకులు కార్యకర్తలు దృశ్యాలువా,పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎద్దులపల్లి చెన్నకేశవులు, రాష్ట్ర అధికార ప్రతినిధి . రమణ, రాష్ట్ర యువజన అధ్యక్షులు పెద్దపల్లి అశోక్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ములంగి చంద్రయ్య, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి వీరేంద్ర కుమార్, రాయలసీమ జిల్లాల ఇంచార్జ్ అమృతపురి శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు దొడ్డి సురేష్,ఉమ్మడి చిత్తూరు అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ పురుషోత్తం, పుంగనూరు సీనియర్ నాయకులు నాగరాజు, చిత్తూరు జిల్లా కార్యదర్శి రత్నం, బైరెడ్డిపల్లి మండల అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం,పుంగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ వెంకటరమణ,సోమల మండలం అధ్యక్షులు ప్రభు,మణికంఠ చౌడేపల్లి హరిబాబు, రొంపుచర్ల సద్దాల హరి, రామాంజినేయులు పుంగనూరు మాతంగి నాగభూషణం, ముత్యాల వెంకట రమణ (చిట్టీ), పగడాల గంగులప్ప, . వెంకటరమణ, మహేంద్ర అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ మంద నాగార్జున, . సుండుపల్లి మండల అధ్యక్షులు భైరవగుట్ట నాగేంద్ర,రాయవరం అంజి, దేవేంద్ర వంగిపురం రమణయ్య, కృష్ణయ్య మరియు మాదిగ దళ పోరాట సమితి నాయకులు,కార్యకర్తలు మాదిగ జాతి బిడ్డలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఐక్య వేదిక కార్యవర్గ సమావేశం

**మహిళా ఐక్య వేదిక నుండి ఈడిగ భారతమ్మ ను తొలగించడం జరిగింది.**



**(ప్రజాజ్యోతి) న్యూస్ అక్టోబర్ 25** కర్నూలు నందలి స్థానిక బి క్యాంపులో గల ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సమావేశాన్ని మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ మహిళా ఐక్య వేదిక లో రాయలసీమ డివిజన్ అధ్యక్షురాలుగా ఉన్న ఈడిగ భారతమ్మ ను మహిళా ఐక్య వేదిక నుండి తొలగించారని ఆమె అన్నారు.మహిళ ఐక్య వేదిక ప్రతిష్టను దిగజార్చే విధంగా ఎవరు ప్రవర్తించిన అలాంటి వారిని మహిళా ఐక్య వేదిక ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆమె అన్నారు. మహిళా ఐక్య వేదిక విధి విధానాలు ఉల్లంఘించి బాధిత మహిళలకు అండగా నిలబడకుండా స్వార్థ ప్రయోజనాల కోసం మహిళలను ఇబ్బందులకు గురి చేస్తే మహిళా ఐక్య వేదిక చూస్తూ ఊరుకోదని ఆమె అన్నారు.మహిళా ఐక్య వేదిక సభ్యులు అందరూ కూడా క్రమశిక్షణతో సంఘం యొక్క విధివిధానాలతో పనిచేయాలని ఆమె అన్నారు.అలా కాకుండా సంఘానికి ద్రోహం చేయాలనే వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.అలాగే ప్రతి సంవత్సరం జరిగే బహుజన వన భోజనాల కార్యక్రమం నవంబర్ 9 వ తేదీన ఉంటుందని దానికి మహిళా ఐక్య వేదిక సభ్యులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో ఈరమ్మ ,ఎలీశమ్మ ,హుస్సేన్ బీ, ఆకుతోట పద్మావతి,దస్తగిరమ్మ, ఖాసింబీ ,షేకున్ బీ,రేవతి,కొమ్ము పెద్దక్క,రంగమ్మ ,మరియమ్మ , లక్ష్మేశ్వరి, కన్యాకుమారి ,ఖాజాబీ, అమీనాబీ,తదితరులు పాల్గొన్నారు.

## షాపింగ్ మాల్ లలో పనిచేసే మహిళలకు భద్రత కల్పించాలి

**మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు**




**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 25** కర్నూలు నగరంలో షాపింగ్ మాల్స్ లలో వివిధ రకాల షాపులలో పనిచేసే మహిళలకు భద్రత కల్పించాలని మాజీ ఎమ్మెల్సీ,ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నుండి వెలువడిన పత్రిక ప్రకటనలో సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ రాష్ట్రంలో పని చేస్తున్న షాపింగ్ మాల్స్ లలో పనిచేస్తున్న మహిళలు గతంలో 8నుండి 8:30 వరకు పని చేయించు కునేవారు.ఇప్పుడు 10:30వరకు పర్మిషన్ ఇచ్చారు ముఖ్యమంత్రి గారు షాపులలో పని చేస్తున్న మహిళలు ఉదయం 9 నుండి షాపుకు రావాలి వారి కుటుంబానికి సేవలు చేసి వారి పిల్లలను స్కూలకు పంపి, పిల్లల మొహం,భర్త మొహం చూసేది మళ్ళీ రాత్రి చూడాలి.వారి కుటుంబ పరిస్థితి ఏంటి వారి పిల్లల భవిష్యత్తు ఏంటి వాళ్లకు జీతం ఒకటే ఇస్తున్నారు. షాపులలో పని చేస్తున్న మహిళలు రాత్రి 10 గంటల తరువాత ఆటోల కోసం ఎదురుచూస్తూ ఉంటారు. ఆటోల్లో వారి ఇండ్లకు వెళ్తున్నారు. షాపుల యజమానులు వారికి ఆటో చార్జీలు ఇవ్వడం లేదు. కర్నూలులో ఉండే కార్మిక శాఖ కమీషనర్ గారు,ఇన్స్పెక్టర్ లు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ముందుగా వారి పైన చర్యలు తీసుకోవాలి.షాపుల యజమానులు మహిళలకు ట్రాన్స్ పోర్ట్ చార్జీలు ఏర్పాటు చేయాలి. అలాగే వారిని రాత్రి 8 నుండి 8:30లోపే ఇళ్లకు పంపాలి. పంపకపోతే ఇన్స్పెక్షన్ చేసి వారి పైన చర్యలు తీసుకొని కేసులు బుక్ చేయాలి.కానీ ఇవి ఏమి చేయడం లేదు.ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని మహిళలకు భద్రత కల్పించాలి.వారికి వచ్చే జీతమే ఆటో ఛార్జిలకు సరిపోతుంది. వారు క్షేమంగా ఇంటికి వెళ్తే బాగుంటుంది లేదంటే వాళ్లు ఆకతాయిల చేతిలో పడితే మహిళల పరిస్థితి ఏంటి వారి కుటుంబాల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు.కుటుంబ పోషణ సరిగా లేకనే వారు ఇంటి నుండి బయటకు వచ్చి షాపులలో 12 నుండి 13 గంటలు షాపులలో పని చేస్తున్నారు.నంద్యాలలో దసరా పండుగ సందర్భంగా జ్యువెలరీ షాపులో మూడు రోజులుగా ఇండ్లకు పంపడంలేదనీ జ్యువెలరీ షాపు ముందు ఒక కుటుంబం ధర్నా చేశారు ఇలాంటివి మీకు కనపడవా ఇలాంటి సంఘటనలు ప్రతి చోట ఉన్నాయి నంద్యాలలో ధైర్యంగా ముందుకు వచ్చి ధర్నా చేశారు.మా కాంగ్రెస్ పార్టీ తరుపున వై.యస్.షర్మిలా రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నం వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకొని మహిళల తరుపున మీరు ముఖ్యమంత్రి గారితో మాట్లాడి మహిళలను రాత్రి 8 నుండి 8:30 గంటలకంత ఇంటికి వెళ్లేలా ప్రభుత్వంతో మాట్లాడాలని కార్మిక శాఖ చర్యలు తీసుకోవాలి.లేనిచో మా కాంగ్రెస్ పార్టీ ఐ యన్ టి యు సి, యువజన కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్, షాపుల షాపుల ముందు ధర్నా చేపడుతామని హెచ్చరించారు.మహిళలకు భద్రత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని సుధాకర్ బాబు గారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, రాష్ట్ర ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఈ లాజరస్,కాంగ్రెస్ నాయకులు జాన్ సదానందం మొదలగువారు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదం పై ఎర్రి స్వామిని విచారిస్తున్న పోలీసులు

**ప్రజాశక్తి తుగ్గలి** కర్నూలు పట్టణ సమీపంలోనే చిన్న టేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై తుగ్గలి మండలం రాంపల్లి గ్రామంకి చెందిన చాకలి ఎర్రిస్వామిని పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తుంది. బస్సు ప్రమాదానికి కారణమైన బైకు నడుపుతున్న శివశంకర్ మిత్రుడు చాకలి ఎర్ర స్వామి కూడా ఆ సమయంలో బైక్ పై ఉన్నట్లు పెట్రోల్ బంకు వద్ద సీసీ ఫుటేజ్ లో ఎర్రి స్వామి కనిపించడంతో శనివారం తెల్లవారుజామున రాంపల్లి లో ఉన్న ఎర్రిస్వామిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తుంది. తుగ్గలి మండలం రాంపల్లి గ్రామానికి చెందిన చాకలి చంద్రశేఖర్, చాకలి వరలక్ష్మి దంపతుల కుమారుడు చాకలి ఎర్రి స్వామి. చాకలి ఎర్ర స్వామి తల్లి చాకలి వరలక్ష్మి గత 10 సంవత్సరాల క్రితం భర్త చాకలి చంద్రశేఖర తో విభేదించి కర్నూల్ లో నివాసం ఉన్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. అయితే ఎర్రి స్వామి రాంపల్లి లో ఉన్న తండ్రి చంద్రశేఖర వద్దకు అప్పుడప్పుడు వచ్చి వెళుతుంటారని గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదం కు కారణమైన బైకు పై చాకలి ఎర్ర స్వామి ఉన్నారా లేదా, అనే విషయాలపై ఎర్రిస్వామిని పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తుంది.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**అన్నదానం మహా పుణ్యకారం అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్**

**అన్నదాత సుఖీభవ రీజనల్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్**



**రాయచోటి అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో సంబేపల్లి(మం),కట్టుగుతపల్లి(గ్రా) వాస్తవ్యులు మన్విక రెడ్డి మొదటి పుట్టిన రోజు సందర్భంగా తండ్రి ఎరగనేని కిరణ్ కుమార్ రెడ్డి తల్లి భావన దంపతుల ఆర్థిక సహాయంతో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు. అనంతరం దాతలు ఎరగనేని కిరణ్ కుమార్ రెడ్డిభావన దంపతులు మాట్లాడుతు ఈ రోజు మా కుమార్తె మన్విక రెడ్డి మొదటి పుట్టిన రోజు సందర్భముగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్ పాల్గొన్నారు.

## తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తహసిల్దార్ హెచ్చరిక




**తాళ్లపూడి,అక్టోబర్25, ప్రజాజ్యోతి న్యూస్** వాతావరణ శాఖ హెచ్చరిక ప్రకారం రాగల 5 రోజులు తుఫాను తీవ్రత ఎక్కువగా ఉండునని హెచ్చరించిన నేపథ్యంలో ఈ నెల 27, 28 తేదీ లలో తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉంటుందని 110 కి మి వేగంతో గాలులు వీస్తాయని మరియు అధిక వర్షాలు కురుస్తాయని సమాచారం. ఈ నేపథ్యంలో ప్రజలు దూర ప్రయాణాలు చేయవద్దని ఇంటి వద్దే ఉండమని మరియు ఎవరూ కూడా ప్రజలు గోదావరి నది ,చెరువులు పరిసరాలకు వెళ్ల వద్దన్నారు, తుఫాను తీవ్రత వల్ల కరెంటు ఇబ్బంది కలిగి త్రాగునీరుకి ఇబ్బంది కలగకుండా, ప్రజలు త్రాగునీరు నిల్వ చేసుకోవలసిందిగా, పశు వులకు పశు గ్రాసము నిల్వ చేసుకోవలసిందిగా వరి పంట కోత పోసిన రైతులు ధాన్యం తడవకుండా భద్రపరచు కోవలసిందిగాప్రజలకు, రైతులకు ముందస్తుగా తెలియ జేస్తున్నామని, అలాగే గోదావరి రేవుల వద్ద హెచ్చరిక ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేశామని తాసిల్దార్ లక్ష్మీ లావణ్య అన్నారు. పై పరిస్థితుల దృష్ట్యా తాహశీల్దార్ కార్యాలయం తాళ్లపూడి నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామన్నారు 24/7 కంట్రోల్ రూమ్ పనిచేస్తుందన్నారు ప్రజలు ఏమైనా ఇబ్బందులు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్ 7993636666 కాల్ చేసి తెలియజేయగలరని మండల ప్రజలకు తహసిల్దార్ విజ్ఞప్తి చేశారు

## మారో మూడు రోజుల పట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- గంధం మోహన్ బాబు.**



**చింతకొమ్మదిన్నె అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి న్యూస్)** చింతకొమ్మదిన్నె మండలంలో రాబోయే మూడు రోజులు మెంథా తుఫాను వలన బారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున చింతకొమ్మదిన్నె మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా వాటిని సత్వర పరిష్కారం చేసేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు నాగిరెడ్డి పల్లె సహకార బ్యాంక్ చైర్మన్ గంధం మోహన్ బాబు తెలియజేశారు.

## నందలూరుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంటగది దుస్థితి



**నందలూరు అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)** నందలూరు మండల కేంద్రం ఉమ్మడి తెలుగు రాష్టం వున్నప్పుడు ఐఏఎస్ ఐపీఎస్ పాఠశాలగా గుర్తింపు తెచ్చుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేడు పేరు గొప్ప ఊరు దిబ్బ లాగ తయారు అయింది. ఒకసారి హైస్కూల్ విద్యార్థులకు “డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన ఫథకం”ద్వార అందించే భోజనం తయారు చేసే వంట గది చూడండి,కూలడానికి సిద్దంగా పాడుబడి స్లాప్ నుంచి నీరు పడుతూ రూమ్ అంత వర్షపు నీరుతో అలాగే పాడుబడిన ఇనుప టేబులతో నింపబడి వుంది.గత వైసీపీ ప్రభుత్వం నాడు నేడు క్రింద ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేశం అని ఊదగొట్టే ప్రచారం చేసుకుంది.ఉమ్మడి కడప జిల్లాలోని చరిత్ర ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇది చాలసార్లు ఈ విషయంపై అడిగిన దీనినే నాడు-నేడు క్రింద అభివృద్ధి చెయ్యలేదు గత వైయస్సార్ ప్రభుత్వం. ఎన్డీఏ కూటమి నాయకులు అయిన మనం మన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం పాటుబడాలి.విద్యాశాఖ మంత్రి నార లోకేష్ గారి దృష్టికి మన హైస్కూల్ సమస్యను తీసుకపోయి యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చెయ్యచలసిన సమయం ఇది.లేకపోతే పాడుబడిన భవనాలు కూలే పరిస్థితి వుంది,తరువాత బాధపడిన ప్రయెజనం లేదు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com